Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 100
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 30, సెప్టెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ సమ్మె విరమణ

- సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వినోద్ కుమార్ హామీ
- వినోద్ కుమార్ తో భేటీ అయిన సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, అంగన్ వాడి యూనియన్ ప్రతినిధులు



3లో..

## సిఎం కెసిఆర్ పాలనలో మంచిరోజులు



- శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో పంటల సాగులో మెళకువలు తెలుసుకోవాలి
- ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన మంత్రి కేటీఆర్

వనపర్తి,సెప్టెంబర్29 : ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతులకు పెట్టుబడి ఇచ్చే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుబీమా, రైతుబంధుతో వ్యవసాయదారులకు భరోసా కల్పించారని తెలిపారు. వనపర్తి జిల్లా కొత్తకోట

## సమ్మతి వయస్సు 18 ఏళ్లే..

- 16కి వయస్సు మార్చడం సరికాదు
- లైంగిక కార్యకలాపాలకు సమ్మతి వయస్సును తగ్గించొద్దు
- కేంద్రానికి లా కమిషన్ కీలక సూచనలు
- స్వలింగ వివాహం యూసీసీ పరిధిలోకి రాదు..!
- కేంద్రానికి లా కమిషన్ నివేదిక అందజేత



న్యూఢిల్లీ,సెప్టెంబర్29 : పోక్సో చట్టం కింద లైంగిక కార్యకలాపాలకు అంగీకారం తెలిపే వయస్సు వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రానికి లా కమిషన్ కీలక సూచనలు చేసింది. సమ్మతి వయస్సు 18 ఏళ్లేనని, 16కి తగ్గించవద్దని లా కమిషన్ కేంద్రానికి సూచించింది. దాన్ని మార్చడం సరికాదని సూచనలు చేసింది. సమ్మతి వయస్సు తగ్గిస్తే బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాపై పోరాటంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పోక్సో చట్టం కింద సమ్మతి వయస్సును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించడం సరికాదని లా కమిషన్ తన సిఫార్సును న్యాయ మంత్రిత్వ శాఖకు సమర్పించింది. ప్రస్తుతం ఉన్న సమ్మతి వయస్సును తగ్గించవద్దని లా కమిషన్ సిఫార్సు చేసింది. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతమున్న సమ్మతి వయసును మార్చడం అంత మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రానికి తన నివేదిక సమర్పించింది. అలాంటి సమ్మతి ఉన్న సందర్భాల్లో పోక్సో చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని లా కమిషన్ పేర్కొంది. కమిషన్ మార్గదర్శక న్యాయ విచక్షణను సూచిస్తుంది. ఇది "ఏకాభిప్రాయం" "మౌఖికంగా అంగీకారం" ఉన్న సందర్భాలను సాధారణంగా పోక్సో కిందకు వచ్చేంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. పోక్సో చట్టం ప్రకారం ప్రస్తుతం ఉన్న సమ్మతి వయస్సును మార్చడం సరికాదని కమిషన్ అభిప్రాయపడింది. అయితే, ఈ విషయంలో అన్ని అభిప్రాయాలు, సూచనలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, వాస్తవానికి నిశ్శబ్ద సమ్మతి ఉన్న సందర్భాలలో పరిస్థితిని మెరుగుపరచడానికి పోక్సో చట్టంలో కొన్ని సవరణలు తీసుకురావాలని కమిషన్ భావిస్తోంది. సమ్మతి ఉన్న కేసుల్లో శిక్షలు విధించేటప్పుడు న్యాయస్థానాలు విచక్షణ మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అంతకుముందు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ కూడా దేశంలో పిల్లలపై పెరుగుతున్న లైంగిక దోపిడీపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దాగి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. పోక్సో చట్టం ప్రకారం సమ్మతి వయస్సుకు సంబంధించి పెరుగుతున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. మైనర్‌ల మధ్య సమ్మతి ఉన్నప్పటికీ, 18 ఏళ్లలోపు వ్యక్తుల మధ్య జరిగే అన్ని లైంగిక చర్యలను పోక్సో చట్టం నేరంగా పరిగణిస్తుందని మీకు తెలుసునని ఆయన అన్నారు. పోక్సో 18 ఏళ్లలోపు వ్యక్తుల మధ్య లైంగిక చర్యలను నేరంగా పరిగణిస్తుంద న్నారు. 22వ లా కమిషన్ తన నివేదికలో పోక్సో చట్టం ప్రకారం సమ్మతి వయస్సును (పరస్పర సమ్మతితో సెక్స్) 18 నుండి 16కి పెంచరాదని పేర్కొంది. ఇలా చేయడం వల్ల చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం పెరుగుతుంది. ఇందులో, కమిషన్ చట్టం ప్రాథమిక కఠినతను కొనసాగించాలని సూచించింది, అంటే పరస్పర అంగీకా రంతో శారీరక సంబంధాలు కలిగి ఉండటానికి కనీస వయ స్సు 18 సంవత్సరాలుగా కొనసాగించాలని చెప్పబడింది. అయితే, దాని దుర్వినియోగానికి సంబంధించిన కేసులను దృష్టిలో ఉంచుకుని, కొన్ని రక్షణలు ఉంచబడ్డాయి. ఈ చట్టాన్ని ఉపయోగించడంపై నిర్వహించిన అధ్యయనాలు తమ స్వంత ఇష్టానుసారం వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న అమ్మాయిలకు వ్యతిరేకంగా తల్లి దండ్రులు దీనిని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని వెల్లడైంది. మిగతా 2లో..

## తెలంగాణ మత్స్యరంగం అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

-ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్



హైదరాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా సహకారం అందించి అవసరమైన సహాయం అందించాలని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కేంద్ర మత్స్య శాఖ మంత్రిపురుషోత్తం రూపాలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల పర్యటన ముగించుకొని శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరే ముందు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ పిట్టల రవీందర్ ను ప్రత్యేకంగా కలుసుకొని చర్చించారు. కేంద్ర ప్రభుత్వం (ఎన్ ఎఫ్ డి బి) జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి.ఎం. ఎం.ఎస్.వై) పథకంలో కనీసం 50% నిధులను సాంప్రదాయ మత్స్యకారుల సంక్షేమానికి వినియోగించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కోరారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో రాష్ట్రస్థాయి ఫిషరీస్ ఫెడరేషన్కు ప్రత్యేకంగా భాగస్వామ్యం కల్పించడంతోపాటు నేరుగా దరఖాస్తులను సిఫారసు చేసే వెసులుబాటును కలుగజేయాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఎంపికయ్యే మత్స్య సహకార సంఘాలకు, వాటిలోని సభ్యులకు 60 శాతం సబ్సిడీని మిగతా 2లో..

## తుంగతుర్తిలో రక్తం పారిచ్చిన చరిత్ర కాంగ్రెస్‌ది

### నీళ్లు పారిచ్చిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట,సెప్టెంబర్29 : తుంగతుర్తి నియోజకవర్గంలో రక్తం పారిచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అయితే, నీళ్లు పారిచ్చిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. సహచర మంత్రి హరీష్ రావుతో కలిసి తుంగతుర్తిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తుంగతుర్తి సస్యశ్యామలం అయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రాత్రి పగలు తేడాలు లేకుండా హరీష్ రావు చేసిన కృషి ఫలితమే ప్రస్తుతం కనువిందు చేస్తున్న పచ్చని పొలాలు అని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని 9 ఏళ్లలో చేసిన ఘనత ఎమ్మెల్యే కిషోర్‌ది అని చెప్పారు. నియోజక అభివృద్ధి కోసం నిత్యం 18 గంటల పాటు కష్టపడిన కిషోర్ కృషి కారణంగా తుంగతుర్తి నియోజకవర్గంలో నలువైపులా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గాదరి కిషోర్ నాయకత్వమే తుంగతుర్తి ప్రజలకు అండ అన్న మంత్రి మరోసారి కిషోర్‌ను ఆశీర్వదించి తుంగతుర్తి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. 2014కు ముందు నియోజకవర్గంలో నిత్యం ఎక్కడో ఒక చోట రక్తం ఏరులై పారేదన్న మంత్రి, గ్రామాల్లో ఘర్షణలు, కొట్లాటలు పెట్టడమే కాంగ్రెస్ నేతల సిద్ధాంతం అని మండిపడ్డారు. కిషోర్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గం ప్రశాంతంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 2014 ముందు పరిస్థితులను, ప్రస్తుతమున్న పరిస్థితులను బేరీజు వేసుకొని సరైన నిర్ణయం తీసుకోవాలని మంత్రి జగదీశ్ రెడ్డి కోరారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

- చట్టంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు
- వెలువడిన రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్
- లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు 33శాతం వర్తింపు




న్యూఢిల్లీ,సెప్టెంబర్29 : చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారింది. ఇటీవల పార్లమెంట్ లోని ఉభయసభలు మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపాయి. తాజాగా ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో చట్టంగా మారింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ బిల్లు లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం స్థానాలను రిజర్వ్ చేస్తుంది. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కలిపిస్తుంది. అయితే ఈ బిల్లు 2029 మిగతా 2లో..

## త్వరలో కొత్త పథకాల ప్రకటన

- సీఎం కేసీఆర్ త్వరలోనే ప్రకటిస్తారు
- యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో మంత్రి హరీశ్‌రావు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి



యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్29 : యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి హరీశ్?రావు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. తొలుత పాత బస్టాండ్ ఆవరణలో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న.. పురాతన చెన్నకేశ్వర ఆలయం నిర్మాణంకు హరీశ్?రావు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీగా రామన్నపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణానికి చేరుకున్న ఆయన.. రూ.5.5 కోట్లతో నిర్మించనున్న నూతన ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలోనే ఆశా కార్యకర్తలు హరీశ్?రావుకు.. ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం రూ.25 లక్షలతో ఆధునికరించిన ఉపకోశాధికారి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. తెలంగాణ సర్కార్.. రాష్ట్ర ప్రజల కోసం నూతన సంక్షేమ పథకాలను తీసుకురాబోతుందని హరీశ్?రావు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే వాటిని ప్రకటిస్తారని చెప్పారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి ఇప్పుడు కేటాయించిన రూ.5.5 కోట్లకు అదనంగా.. మరో రూ.10 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. రామన్నపేట చెరువు కట్ట, కాలువ నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించనున్నట్లు హరీశ్?రావు పేర్కొన్నారు. నకిరేకల్?లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.35 కోట్లు ఇప్పటికే కేటాయించామని.. త్వరలోనే పనులు పూర్తవుతాయని హరీశ్?రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనుక్షణం అభివృద్ధి గురించే ఆలోచిస్తారని.. నకిరేకల్ ఎమ్మెల్యేగా మళ్లీ తననే గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుబంధు , దళితబంధు లాంటి పథకాలు ప్రజలకు, రైతులకు అందుతున్నాయని హరీశ్?రావు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్?రెడ్డి, నకిరేకల్? ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజల కోసం మరిన్ని కొత్త పథకాలను తీసుకురాబోతున్నాం. త్వరలోనే సీఎం కేసీఆర్ కొత్త పథకాలను ప్రకటిస్తారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రికి అదనంగా మరో రూ.10 కోట్లు. రామన్నపేట చెరువు కట్ట, కాలువ నిర్మాణానికి రూ.4 కోట్లు అందిస్తాం. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనుక్షణం అభివృద్ధి గురించే ఆలోచిస్తారు. నకిరేకల్ ఎమ్మెల్యేగా మళ్లీ చిరుమర్తి లింగయ్యనే గెలిపించాలని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ విధానాలు, పథకాల రూపకల్పనలో సామాజిక అధ్యయనాలు ఎంతో అవసరమని మంత్రి హరీశ్‌రావు మిగతా 2లో..

## ప్రజానాడి




## అక్టోబర్ 3న రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల సంఘం

- వివరాలతో సిద్ధమవ్వాలని అధికారులకు సీఎస్ ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్29 : అక్టోబర్ 3వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఈసీ అధికారుల రాష్ట్ర పర్యటనకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన ఇతర సభ్యులు వచ్చే నెల 3 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈసీ సభ్యులు తమ మూడు రోజుల పర్యటనలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు/ సీపీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారని సీఎస్ అధికారులకు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నందున ఎన్నికలకు సంబంధించిన అంశా లపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, అధికా రులు అన్ని వివరాలను ఒకే పద్ధతిలో అందించాలని ఆమె అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల వివరాలను అందించాలని, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లతో చర్చించి వీల్ చైర్‌లు కొనుగోలు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచాలన్నారు. ఏఈఆర్ఓ/ ఈఆర్ఓల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, సమీకృత సరిహద్దు చెక్‌పోస్టుల వివరాలను కూడా ఈసీ అధికారులకు అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో సీఈవో వికాస్ రాజ్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కు మార్ సుల్తానియా, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, విద్యాశాఖ కార్యదర్శి వీ కరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హెూళి కేరి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి నుంచి వైదొలగబోం

- త్వరలోనే సీట్ల పంపకాలు జరుగుతాయి
- సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్29 : ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), కాంగ్రెస్ పార్టీల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి. 2015 మాదకద్రవ్యాల కేసులో పంజాబ్‌కి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను ఆప్ ప్రభుత్వం అరెస్ట్ చేయడంతో ఇరు పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. ఆప్ ప్రభుత్వం తమపై రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతోందని పంజాబ్ కాంగ్రెస్ యూనిట్ ఆరోపించింది. అయితే అతనిపై చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నా మని ఆప్ విమర్శలను తోసిపుచ్చింది. మరోవైపు ఇరు పార్టీలు కూడా ఇండియా కూటమిలో భాగంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ పరిణామాల నేపథ్యంలో ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్‌కు ఎప్పుడో వారంటీ అయిపోయింది

**ఆలేరును అగ్రగామిలో నిలుపుతాం : ప్రభుత్వ విప్ సునిత మహేందర్‌రెడ్డి**



యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్29 : ఆలేరును అన్ని రంగాలలో అగ్రగామిలో నిలిపామని, పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపేట మండలంలోని పొట్టిమర్రి వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వారంటీ, గ్యారంటీ లేని కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. సాగుకు మూడు గంటలు చాలన్న ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం మళ్లీ అంధకారంలో కూరుకుపోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ గోసపడతామని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలన్నారు. మూడోసారి ఆలేరు ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

హైదరాబాద్,సెప్టెంబర్29 : పరిశ్రమ ఏదైనా పెట్టుబడులకు డెస్టినేషన్‌గా తెలంగాణ మారుతున్నది. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి జాతీయ అంతర్జాతీయ కంపెనీలు క్యూకడుతున్నాయి. తాజాగా గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అయిన అడ్వెంట్ ఇంటర్నేషనల్ రాష్ట్రంలో రూ.16,650 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకువచ్చింది. ఈ మేరకు కంపెనీ ఎండీ పంకజ్ పట్వారీ, సంస్థ ప్రతినిధులు హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సంస్థ విస్తరణ, పెట్టుబడి కార్యకలాపాలను కేటీఆర్‌కు వివరించారు. ఈనేపథ్యంలో సంస్థ పెట్టుబడిపై మంత్రి కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఆర్ అండ్ డీ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ వృద్ధికి సంకేతమని చెప్పారు. అడ్వెంట్ ఇంటర్నేషనల్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా సహకరిస్తామని వెల్లడించారు.

## ఫర్టిలైజర్ దుఖాణాల్లో ఆకస్మిక తనిఖీలు

నల్లగొండ,సెప్టెంబర్29 : జిల్లాలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్, సీడ్స్ షాపును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని దుకాణం యజమాని కలెక్టర్‌కు వివరించారు. యూరియా, కాంప్లెక్స్, పొటాష్ ఎంత రేటుకు అమ్ముతున్నారు అడిగి తెలుసుకున్నారు. వచ్చే యాసంగి సీజన్‌కు కూడా ఎరువులు రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని సూచించారు. అమ్మకాలు జరిపిన వెంటనే ఆన్ లైన్‌లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రైతు సేవా సహకార కేంద్రం తనిఖీ చేసి ఎరువులు స్టాక్, అమ్మకాల రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రాష్ట్రం ముందంజ : సత్యవతి రాథోడ్



నల్లగొండ,సెప్టెంబర్29 : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కొండ మల్లేపల్లి, దేవరకొండ, దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొండ మల్లేపల్లి మండలంలో కేశ్యా తండా గ్రామంలో కేశ్యా తండా నాంపల్లి పీడబ్ల్యూ రోడ్డు వయా కొత్త బావి, హంక్య తండా వరకు రూ.3 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత పన్ని తండా (గుర్రపు తండా) గ్రామంలో సాగరి పీడబ్ల్యూ రోడ్డు నుంచి పన్ని తండా వరకు రూ.కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అర్.వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వ రావు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, ట్రై కార్ చైర్మన్ రాం చంద్ర నాయక్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అర్.డి. ఓ శ్రీ రాములు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి పాల్గొన్నారు.

## చనాకకోట వెట్‌రన్ విజయవంతం



ఆదిలాబాద్,సెప్టెంబర్29 : జిల్లాలోని మహారాష్ట్ర సరిహద్దులో పెన్ గంగా నదిపై నిర్మించిన చనాకకోట ప్రాజెక్టు వెటరన్‌ను అధికారులు రెండో రోజు విజయ వంతంగా నిర్వహించారు. ఎత్తి పోతల పథకాల ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి, శ్రీనివాస్, పి రవీందర్ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. చనాకకోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆదిలాబాద్ జిల్లాలోని 52 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. వెట్‌రన్ విజయవంతమైనందున రైతులకు వానకాలం పంటలకు అవసరమైన సాగునీటిని అందిస్తామని అధికారులు తెలిపారు. కాగా, బుధవారం డ్రైరన్ పూర్తి చేసిన అధికారులు గురువారం వెట్‌రన్ నిర్వహించారు. బరాజ్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు పంప్‌హౌస్‌ను నిర్మించి 5.5 మెగావాట్ల సామర్థ్యం గల మూడు మోటర్లు ఏర్పాటు చేయగా ఒక మోటార్ ద్వారా నీటిని కాలువల్లోకి వదిలారు. మహారాష్ట్ర సరిహద్దులోనిజైనథ్ మండలం కొరాట వద్ద పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో 52 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది.

## పిడుగుపాటుకు యువకుడి మృతి

ములుగు,సెప్టెంబర్29 : జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మంగపేట మండలం, కొత్తూరు మొట్లగూడెం గ్రామ పంచాయతీ పరిదిలోని బొమ్మాయిగూడెంలో చోటు చేసుకుది. గ్రామానికి చెందిన ఈసం పవన్ కల్యాణ్ అనే యువకుడు మక్కజొన్న పంటకు కావలికి వెళ్లి రాత్రి భారీ వర్షం కురుస్తుంటే ఇంటికి తిరిగి వస్తుండగా.. పిడుగు పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పవన్ కల్యాణ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అక్టోబర్ 6న వరంగల్‌కు మంత్రి కేటీఆర్

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. బహిరంగ సభ నిర్వహించేందు ఏర్పాట్లు**

వరంగల్,సెప్టెంబర్29 : అక్టోబర్ 6వ తేదీన ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్ల కోసం శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని రవీవందర్ ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ స్థల పరిశీలన చేశారు. అధికారులకు పలు చేశారు. మంత్రి కేటీఆర్ ఎంతో సమర్థవంతంగా పని చేస్తూ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారని, అందులో వరంగల్ జిల్లాలో సైతం కిటిక్స్ వంటి భారీ పరిశ్రమలను తీసుకొచ్చారన్నారు. కాగా, సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# వరద ముప్పును ముందే పసిగట్టేలా 5 గేజ్ కేంద్రాలు

**కడెం ప్రాజెక్టుకు వరదల ముప్పుపై నీటిపారుదల శాఖ దృష్టి**

నిర్మల్,సెప్టెంబర్29 : భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు ప్రాణాలు అరచేత పట్టుకుని జీవించాల్సిన పరిస్థితి. ఎప్పుడు ప్రాజెక్టు గేట్లు ఊడిపోయి.. వరద తమను ముంచేస్తుందోనని భయం గుప్పిట్లో బతుకుతుంటారు అక్కడి జనం. ఈ నేపథ్యంలో వరద ముప్పును ముందే పసిగట్టే.. ప్రాజెక్టుకు వచ్చే వరదను ముందుగా అంచనా వేయడానికి 5 గేజ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో భాగంగా కేంద్రాలను నిర్మిస్తున్నారు. ఆనకట్ట పటిష్టత, కొత్త స్పిల్‌వే, గేట్ల మార్పువంటి వాటిపై అధ్యయనాలు సాగుతుండగా దానికన్నా ముందు గేజ్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. రెండేళ్లుగా కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టు )కు భారీ వరద వస్తుండగా గతేడాది ఒకానొక దశలో ఆనకట్ట తెగిపోతుందా అనేంత ఉత్కంఠ నెలకొంది. 1969లో పూర్తయిన ఈ ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 7.60 టీఎంసీలు కాగా 3.82 లక్షల క్యూసెక్కులు వరద దిగువకు వెళ్లే సామర్థ్యం ఉంది. పోయిన ఏడు 5.20 లక్షల క్యూసెక్కులు, ఈఏడాది 3.20 లక్షల క్యూసెక్కుల వరద రాగా దిగువకు విడుదల చేసేందుకు గేట్లు మొరాయించాయి. ఈ క్రమంలో వరద ప్రమాదకర స్థాయికి చేరక ముందే జలాశయాన్ని ఖాళీ చేస్తే గేట్ల నిర్వహణ సులువుగా చేపట్టవచ్చన్న నిర్ణయానికి అధికారులు వచ్చారు. నిర్మల్ జిల్లాలో కడెం వాగు 86 కిలోమీటర్ల పొడవుండగా గోదావరిలో కలిసే ముందు ఆరు కిలోమీటర్ల ఎగువన వాగుపై ఆనకట్ట నిర్మించారు. కొండ ప్రాంతాలు, అడవుల నుంచి దాదాపు 457 మీటర్ల ఎత్తు నుంచి నీరు వేగంగా వస్తుండటంతో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. 2 వేల 590 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్యాచ్‌మెంట్ ఉండగా ఎగువన కురిసే వర్షం నీరు గంటలోనే ఈ ప్రాజెక్టును చేరుతోంది. దీంతో గేట్లు ఎత్తేందుకు సమయం ఉండట్లేదని ఇంజినీర్లు చెబుతున్నారు. 18 గేట్లను పూర్తిగా ఎత్తినప్పటికీ 3.20 లక్షల క్యూసెక్కులు మాత్రమే దిగువకు వెళతాయని చెబుతున్నారు. ఎగువ నుంచి అంతకన్నా ఎక్కువ వరద రావటమే ముప్పుగా మారింది.

ఎగువన నుంచి వచ్చే వరద 26.25 కిలోమీటర్ల విస్తీర్ణంలో పరుచుకున్న వెనుక జలాలను తాకుతుంది. ప్రవాహం వచ్చే మూడు ప్రధాన మార్గాల వద్ద వరద వేగాన్ని, పరిమాణాన్ని గుర్తించేందుకు సెన్సార్లు ఏర్పాటు చేస్తారు. మరో రెండు సెన్సార్లను జలాశయం లోపలి భాగంలో, ఆనకట్ట దిగువన ఏర్పాటు చేయనున్నారు. ఈ సెన్సార్ల ద్వారా ప్రవాహాన్ని అంచనా వేసి ముందుగానే గేట్లు ఎత్తేందుకు వీలుంటుందని ఇంజినీర్లు సూచిస్తున్నారు.

## గతంలో ఎన్నడూ జరుగనంతగా రాష్ట్రంలో అభివృద్ధి

**సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



జగిత్యాల,సెప్టెంబర్29 : గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి నేడు తెలంగాణలో జరుగుతున్నదని, రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చోటు లేదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం దోమలకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి సతీష్, మొదటి వార్డు మెంబర్ నాగుల కుమార్, పుప్పాల సురేష్, దేశెట్టి మల్లారెడ్డి ఎల్లెంకి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు శుక్రవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నారు. అయితే వారు అధికారంలో వస్తారనే గ్యారంటీ లేదన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న పార్టీ అవసరమా అనే విషయాన్ని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు



మెదక్,సెప్టెంబర్29 : మెదక్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ముందుకెళ్తున్నారు. అంతేకాదు పేదల కష్ట, సుఖాల్లో పాలు పంచుకుంటూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్నారు. దీంతో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతుగా నిలుస్తూ బీఆర్ఎస్‌లో వెల్లువలా చేరుతున్నారు. తాజాగా శుక్రవారం మెదక్ మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెద్ద సత్తయ్య, ప్రవీణ్ సాయిబాబా రమేష్, కిష్టయ్య, అంజయ్య, రాజు, అంబాద్రి, సిద్ధి రాములు, కిశోర్, జనార్ధన్, మహేష్, సాయిలు, మైపాల్, వెంకట్ రాములు, యాదగిరి, తులసీ రామ్, రవి లాల్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న ఉద్దేశంతో పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వై స్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలోనే తండాల తలరాత మారింది

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



జనగామ,సెప్టెంబర్29 : ఉమ్మడి పాలనలో గిరిజన తండాల్లో కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడేవారు. నేడు అవే తండాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం గిర్ని తండ, మైదం చెరువు తండ, చెరువు ముందు తండ, నీలిబండ తండా, బొడోని కుంట తండ, రామేశ్వరం, కడగుట్ట తండ, హక్య తండాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. మండలంలో తండా బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. కేసీఆర్ సీఎం అయ్యాక తండాల తండ్లాట తప్పించారు. ప్రతి తండాను గ్రామ పంచాయతీగా మార్చారు. వారి తండాల్లో వారి రాజ్యాన్ని తెచ్చారని పేర్కొన్నారు. దీంతో మంచినీటి కోసం కిలోమీటర్ల కొద్ది పోయే బాధ తప్పిందని తెలిపారు. కాంగ్రెస్ వచ్చేది లేదు. ఇచ్చేది లేదు అన్నారు. 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల కరెంటు కావాలా? అనేది ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్ సుహాసిని, సంబంధిత శాఖల అధికారులు, ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అంతకు ముందు దేవరుప్పుల మండలం, దేవుని గుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని ధరావత్ తండా, బానోతు తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

## బీఆర్ఎస్ పాలన దేశానికే ఆదర్శం



**అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

ఆదిలాబాద్,సెప్టెంబర్29 : దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన సాగుతుందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనిది తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకున్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలుచేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామ సమీపంలో 75 కోట్లతో అంతరాష్ట్ర వంతెన నిర్మాణానికి విధులు మంజూరు చేశామన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించే విధంగా చింతలమాలపల్లి మండలంలో 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి 57 కొట్లు మంజురు అయ్యాయని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## జ్ఞానవాపి మసీదుపై సర్వే ఆపేది లేదు

**సర్వే ఆపేది లేదని స్పష్టం చేసిన కోర్టు**



న్యూఢిల్లీ,సెప్టెంబర్29 : కాశీలో జ్ఞానవాపి మసీదుపై వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గతంలో వారణాసి కోర్టు తీర్పును అనుసరించి వీడియో సర్వే చేయగా, మసీదులోని వాజూఖానాలోని బావిలో శివలింగం వంటి నిర్మాణం వెలుగులోకి వచ్చింది. అంతే కాకుండా మసీదు వెలుపలి గోడలపై హిందూ దేవీదేవతల బొమ్మలను గుర్తించారు. ఈ కేసుపై అలహాబాద్ హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా విచారించాయి. హిందువులు వాజూఖానాలోని కనిపించింది శివలింగం అని చెబుతుంటే.. ముస్లింలు మాత్రం ఇది ఫౌంటేన్ అని తమ వాదన వినిపిస్తున్నారు.ఇదిలా ఉంటే ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జ్ఞాన్‌వాపి మసీదు సముదాయంలో శాస్త్రీయ సర్వేను చేపట్టింది. అయితే దీనిని నిలిపివేయాలని జ్ఞాన్‌వాపి మసీదు నిర్వహణ కమిటీ అంజుమన్ ఇంతేజామియా కోర్టుకును కోరింది. కమిటీ వేసిన పిటిషన్ ని విచారించిన వారణాసి జిల్లా కోర్టు సర్వేను ఆపేది లేదని స్పష్టం చేసింది. ఇప్పటికీ ఈ సర్వేకు అలహాబాద్ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు అనుమతి లభించిందని జస్టిస్ ఎకే విశ్వేష్ అన్నారు. అందువల్ల కోర్టు నుంచి ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడం సాధ్యం కాదని న్యాయమూర్తి తెలిపారు. 17వ శతాబ్ధపు మసీదు హిందూదేవాల యంపై నిర్మించబడిందో లేదో తెలుసుకోవడానికి ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) కాశీ విశ్వనాథ దేవాలయం పక్కనే ఉన్న మసీదు ప్రాంతంలో శాస్త్రీయ సర్వే నిర్వహిస్తోంది. అయితే నిర్దేశిత నిబంధనలకు విరుద్ధంగా ఏఎస్ఐ సర్వే జరుగుతోతందని మసీదు కమిటీ జిల్లా కోర్టులో వాదించిందని ప్రభుత్వం తరుపు న్యాయవాది రాజేష్ మిశ్రా తెలిపారు. పిటిషన్ వేసిన వారికి ఎలాంటి నోటీసులు అందలేదని, ఎలాంటి ఫీజు చెల్లించలేదని మసీదు కమిటీ వాదించింది. జ్ఞాన్‌వాపి మసీదులోని వాజూఖానాలో సర్వే చేయాలన్న హిందూ పక్షం పిటిషన్ ను కూడా కోర్టు విచారించిందని, ఈ అంశంపై అక్టోబర్ 5వ తేదీకి కోర్టు విచారణను వాయిదా వేసిందని మిశ్రా తెలిపారు. వారణాసి జిల్లా కోర్టు సర్వే ఉత్తర్వులను అలహాబాద్ హైకోర్టు సమర్థించిన తర్వాత సర్వే ప్రారంభమైంది. న్యాయ ప్రయోజనాల దృష్ట్యా సర్వే అవసరం అని కోర్టు తెలిపింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

## కేటీఆర్‌తో కసిరెడ్డి, జైపాల్ భేటీ

వనపర్తి,సెప్టెంబర్29 : పాలమూరు రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి బీఆర్ఎస్‌ను వీడతారని ప్రచారం జరుగుతున్న సమయంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భేటీ అయ్యారు. కసిరెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని ప్రచారం జరుగుతున్న సమయంలో కేటీఆర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జైపాల్ యాదవ్, కసిరెడ్డి నారాయణ రెడ్డిల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మళ్లీ టిక్కెట్ కేటాయించింది. కసిరెడ్డి కూడా పార్టీ నుంచి కల్వకుర్తి టికెట్ ఆశించారు.కసిరెడ్డి కాంగ్రెస్‌లో చేరి కల్వకుర్తి నుంచి పోటీ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ను జైపాల్ యాదవ్ తో కలిసి కసిరెడ్డి కలిశారు. ఇరువురు నేతల మధ్య విభేదాలను ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరి గురించి ముఖ్యమంత్రితో మా ట్లాడతానని, ఎవరూ తొందరపడవద్దని కేటీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను విడివిడిగా కలిశామని ఎమ్మెల్సీ కసిరెడ్డి చెబుతుండగా, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాత్రం ఇద్దరూ కలిసి కేటీఆర్‌ను కలిశారని, సమస్య పరిష్కారమైందని అంటున్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్యాదవ్‌తో చాలా రోజులుగా విభేదాలు ఉన్నాయి. 2018లోనే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు నారాయణరెడ్డి ప్రయత్నించారు. జైపాల్ యాదవ్ కు బీఆర్ ఎస్ టికెట్ ఇచ్చి ఎమ్మెల్సీగా కొనసాగించారు. 2021లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డికి అవకాశం కల్పించిన బీఆర్ఎస్.. ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకున్నా.. ఆయనకు అవకాశం దక్కలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు టికెట్ కేటాయించారు. అప్పటి నుంచి కసిరెడ్డి అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని భావిస్తున్న తరుణంలో కేటీఆర్ ను కలవడం ఆసక్తికరంగా మారింది. కసిరెడ్డి చేరికకు బ్రేక్ పడిందా అనే చర్చ సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుంచి బీఆర్ ఎస్ టికెట్ ఆశించిన కసిరెడ్డికి నిరాశే ఎదురైంది. ఆ సీటును సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు కేసీఆర్ కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది.

## నేడు ఖమ్మంలో మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి పర్యటన

**గుబ్బగుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

హైదరాబాద్,సెప్టెంబర్29 : నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులతో పర్యటన ఉంటుందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. నాలుగు నియోజక వర్గాలలో ఖమ్మం, వైరా, భద్రాచలం, సత్తుపల్లిలో మంత్రుల పర్యాటనలు జరుగనున్నట్లు ఆయన ప్రకటించారు. గుబ్బగుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం చేయనున్నారు. 1350 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని మంత్రి పువ్వాడ తెలిపారు. ఎన్టీఆర్ పార్క్, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి శంకుస్థాపన చేయనున్నట్లు పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్ లను మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభిస్తారు అంటూ మంత్రి పువ్వాడ అజయ్ చెప్పారు. మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును తీగల బ్రిడ్జికి శంకుస్థాపన ఉంటుంది.. అలాగే వీడీఓస్ కాలనీలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రగతి నివేదిన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం , కార్పొరేషన్ పరిధిలో పట్టణ ప్రగతిపై డాక్యుమెంటరీని ప్రదర్శిస్తారు అని ఆయన చెప్పుకొచ్చారు. భద్రాచలంలో గోదావరి కరకట్టకు 38 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు కూనవరం రోడ్డులో శంకుస్థాపన చేస్తున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్ తెలిపారు. ఇక, అంబేద్కర్ సెంటర్ లో సెంట్రల్ లైటింగ్.. మీడియా సమావేశం.. మధ్యాహ్నం 2.30 గంటలకు సత్తుపల్లికి చేరుకొని బహిరంగ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనపై ప్రసంగించనున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటిఆర్ గత ఆరు సంవత్సరాలుగా వందల కోట్లు నిధులు తీసుకుని ఖమ్మం వచ్చారు.. అభివృద్ధికి నిధులు ఇచ్చారు.. ప్రజలకు అండదండలు ఇచ్చారు అని ఆయన చెప్పారు. గతంలో అభివృద్ధి సాధ్యమైందా లేదా అనే ఆలోచన చేయాలి.. అసెంబ్లీ వేదికగా ఖమ్మం అభివృద్ధిపై చర్చించారు.. ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు వచ్చి అభివృద్ధిని చూసి వెళ్లారు అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## తెలంగాణ మత్స్యరంగం

అందజేయాలని కూడా ఫెడరేషన్ చైర్మన్ కేంద్ర మంత్రిని కోరారు.దేశవ్యాపితంగా చేపల వేటపై నిషేధం అమలుపరిచే 45 రోజుల కాలానికి ప్రతి మత్స్యకారునికి ప్రస్తుతం అందజేస్తున్న 4500 జీవన భృతి మొత్తాన్ని 9వేల రూపాయలకు పెంచాలని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ పిట్టల రవీందర్ కేంద్ర మంత్రిని కోరారు. ఉపరితల జల వనరుల విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తున్నదని, అందువల్ల ఉపరితల జనవనరుల చేపల పెంపకంలో పరిశోధనలు నిర్వహించే - సి ఐ ఎఫ్ ఆర్ ఐ - సెంటర్ ఫర్ ఇన్ ల్యాండ్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంస్థకు సంబంధించిన ప్రాంతీయ విభాగాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మత్స్యరంగం అభివృద్ధికి మరియు మత్స్యకారుల సంక్షేమానికి అమలు జరిపే పథకాలలో లబ్ధిదారులను ఎంపిక చేసే రాష్ట్ర స్థాయి కమిటీలలో ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ఫెడరేషన్ చైర్మన్ లను సభ్యులుగా నియమించాలని, అదేవిధంగా పాలక మండలిలో కూడా ఫెడరేషన్ చైర్మన్ లను డైరెక్టర్లుగా పరిగణించాలని పిట్టల రవీందర్ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలను కోరారు. రాష్ట్రంలో చేపల ఆహార వినియోగాన్ని పెంచడం కోసం అన్ని ప్రాంతాలలో రిటైల్ ఫిష్ మార్కెట్ లను నిర్మించాలని, ఇందుకు అవసరమైన నిధులను 100% సబ్సిడీపై అందజేయాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని రిజర్వాయర్లలో చేపలు పడుతున్న మత్స్యకారులు సాంప్రదాయంగా వినియోగిస్తున్న తెప్పలు మరియు పుట్టీల స్థానంలో సౌరశక్తి (సోలార్) వినియోగంతో నడిచే మోటారు బోట్లను ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించి సహకరించాలని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ కేంద్ర మంత్రిని కోరారు. దేశవ్యాప్తంగా ఉపరితల జల వనరులలో వృత్తిని నిర్వహిస్తున్న మత్స్యకారుల సంరక్షణ కోసము మరియు మత్స్యరంగం సమగ్ర అభివృద్ధి కోసం ఒక ప్రత్యేకమైన నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలుపరచాలని ఆయన ఈ సందర్భంగా కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## త్వరలో కొత్త పథకాల ప్రకటన

అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్.. రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతుల అధ్యయనాలు చేస్తూ.. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి విలువైన సూచనలు చేస్తోందన్నారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ - సెస్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థినుల వసతిగృహాన్ని ఆయన ప్రారంభించారు. రూ.5 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో ఎకో ఫ్రెండ్లీ, గ్రీన్ కాన్సెప్ట్ విధానంలో వసతిగృహ నిర్మాణం చేపట్టినట్టు హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం సెస్‌ను ఎంతగానో ప్రోత్సహిస్తోందన్నారు. సమగ్రమైన ఆర్థిక, సామాజిక అధ్యయనం ఉన్నప్పుడే ఏ రాష్ట్రమైనా పురోగతి చెందుతుందని చెప్పారు. ఆ ఫలితాల ఆధారంగా మంచి పరిపాలన అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాలసీలు సామాజిక పరిస్థితుల ఆధారంగా కల్పన చేయాల్సి ఉంటుందని.. అప్పుడే అవి అనుకున్న ఫలితాలు పేర్కొన్నారు. ఈ దిశగా సెస్ ప్రభుత్వానికి వెన్నెముకగా పనిచేస్తోందని హరీశ్?రావు కితాబిచ్చారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

ఎన్నికల్లో అమలులోకి వస్తుందని కేంద్రం చెప్పింది. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంతకం చేసి, రాష్ట్రపతి ఆమోదం కోసం సమర్పించారు. రాష్ట్రపతి బిల్లుపై సంతకం చేయడంతో చట్టంగా మారింది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రవేశ పెట్టింది. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనంలోని సభ మారిన రోజున ఈ బిల్లును తీసుకువచ్చింది. లోక్‌సభలో ఎంఐఎంకు చెందిన ఇద్దరు ఎంపీలు తప్పా లోక్‌సభ, రాజ్యసభ ఏకాభిప్రాయంతో బిల్లుకు మద్దతు తెలిపాయి. మహిళా రిజర్వేషన్ చట్టం జనాభా లెక్కల ప్రకారం లోకసభ, అసెంబ్లీ స్థానాల డీలిమిటేషన్ తర్వాత అమలులోకి వస్తుందని. అంటే 2029 ఎన్నికల్లో మాత్రమే ఈ చట్టం అమలులోకి వస్తుంది. రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించకుండా సమ్మిళిత సమాజం, ప్రజాస్వామ్య సమైక్యత గురించి మాట్లాడలేమని ప్రధాని మోడీ అన్నారు.కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.

## సమ్మతి వయస్సు 18 ఏళ్లే..

అంగీకార సంబంధాలున్న చాలా మంది యువకులు ఈ చట్టం బారిన పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏకాభిప్రాయంతో శృంగారం చేసుకునే వయసును తగ్గించాలని డిమాండ్ చేశారు.మైనర్‌లు ఏకాభిప్రాయంతో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నప్పటికీ, ఇద్దరి మధ్య వయస్సు వ్యత్యాసం ఎక్కువగా ఉండకూడదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని జస్టిస్ రుతురాజ్ అవస్థి నేతృత్వంలోని లా కమిషన్ కోరింది. వయసు తేడా మూడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని నేరంగా పరిగణించాలని నివేదిక పేర్కొంది. వయస్సు నిబంధనను 18 ఏళ్లు మాత్రమే ఉంచాలని సిఫారసు చేస్తూ, కమిషన్ నివేదికలో వివిధ రకాల ఉపశమనం, మినహాయింపులను సూచించింది. సఖ్యతతో సంబంధాలున్న యువతీ యువకుల గతాన్ని పరిశీలించాలని తెలిపింది. ఏకాభిప్రాయ సంబంధాలు కలిగి ఉన్న యువతీ, యువకుల గతాన్ని పరిశీలించి, దాని ఆధారంగా, సమ్మతి స్వచ్ఛందంగా ఉందా లేదా అనేది నిర్ణయించాలని నివేదిక సిఫార్సు చేసింది.కమిషన్ నివేదిక ప్రకారం, చట్టాన్ని సడలించడానికి బదులుగా అనవసరంగా ఉపయోగించకుండా నిరోధించడం ప్రాథమిక లక్ష్యం. ఇందుకోసం ఆయా కేసుల వారీగా తమ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకునేలా కోర్టుల పరిధిని పెంచాలని సిఫార్సు చేశారు. యూనిఫాం సివిల్ కోడ్ పై లా కమిషన్ కేంద్రానికి తమ నివేదికను సమర్పించింది. ఇందులో స్వలింగ మినహాయినంచినట్లు తెలుస్తోంది. ఉమ్మడి పౌరస్మృతిలో పురుషుడు, స్త్రీ మధ్య వివాహాలు ఉంటాయని, స్వలింగ వివాహాలు యూసీసీ పరిధిలోకి రావని లా కమిషన్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కులం, మతం లేదా లైంగిక ధోరణితో సంబంధం లేకుండా ప్రతి భారతీయ పౌరుడికి వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతలను నియంత్రించడానికి ఒకే విధమైన పౌర చట్టాలను రూపొందించడానికి మరియు రూపొందించడానికి యూసీసీ ఒక ప్రతిపాదన. ఇది ప్రస్తుతం ఉన్న మత ఆధారిత వ్యక్తిగత చట్టాలను భర్తీ చేస్తుంది. ఉమ్మడి పౌరస్మృతిలో మతంపై ఆధారపడకుండా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. వారసత్వం, దత్తత, వారసుల ఎంపిక తదితర అంశాల్లో వివిధ మతాలకు ఉండే 'పర్సనల్ లా'లు అన్ని ఈ చట్టంతో ఒకే ఉమ్మడి స్మృతి కిందకు వస్తాయి. ఇంకా, కమిషన్ నివేదిక వివాహానికి సంబంధించిన మతాల ఆచారాలు, ఆచారాలను నియంత్రించదని, అదే సమయంలో ఏకరీతి చట్టాలు విడాకులు, నిర్వహణ, వారసత్వం మొదలైన చట్టాలపై యూసీసీ దృష్టి సారిస్తుందని నివేదిక పేర్కొంది. బహుభార్యత్వం, నిఖా హలాలా, ఏకపక్ష విడాకులు మొదలైన వాటిని వ్యతిరేకించే సూచనలు లాకమిషన్ నివేదికలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు యూసీసీకి సంబంధించిన చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, యూసీసీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్న ప్రతిపక్షాలు ఒకే వేదికపైకి వచ్చే అవకాశం లేదా? అయితే, ఈ అంశం చట్టం లేదా రాజ్యాంగ స్థాయిలో కొత్త అంశం కాదు. అయినప్పటికీ, నేర విషయాలకు సంబంధించి యూసీసీలోని నిబంధనలపై నిరంతర సమావేశాలు జరుగుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, తర్వాత రాజ్యాంగ సభలో కూడా యూనిఫాం సివిల్ కోడ్ పై చర్చ జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఈ విషయంలో రాజ్యాంగ నిర్మాతల కోరికలు నెరవేరలేదని సుప్రీంకోర్టు కూడా చాలాసార్లు చెప్పింది. ఈ విషయంలో ఎంత సమయం పడుతుందని కోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట ప్రాకారం నుంచి తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.

## సిఎం కెసిఆర్ పాలనలో మంచిరోజులు

మండలం సంకిరెడ్డిపల్లి వద్ద నిర్మించనున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ వరిధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రంలో పండిన ధాన్యం కొనమంటే కేంద్రం కొర్రీలు పెడుతున్నదని విమర్శించారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు. వేల టన్నుల నూనెను దేశంలోకి దిగుమతి చేసుకునే పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నదని చెప్పారు. 20 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వెల్లడించారు. తద్వారా రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా నూనెలను ఎగుమతి చేయనున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు పెద్దఎత్తున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఆయిల్‌పామ్ ద్వారా నెలకు ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో పంటల సాగులో వెళకువలు తెలుసుకోవాలని సూచించారు. ఊరూరికి ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పాలమూరు రైతన్నలు అద్భుతాలు సృష్టిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. పాలమూరు జిల్లాలో నాడు మైగ్రేషన్.. ఇవాళ ఇరిగేషన్ అని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లా ముఖ చిత్రం మారనుందని చెప్పారు. కృష్ణా జలాలు ఒడిసిపట్టి పాలమూరు బీడు భూములకు మళ్లించామన్నారు. మళ్లీ గెలిచేది బీఆర్ఎసేనని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

### 55 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు

బలూచిస్థాన్,సెప్టెంబర్29 : పాకిస్థాన్‌లో పండుగ వేళ జరిగిన ఆత్మాహుతి దాడికి 55 మంది బలయ్యారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. బలూచిస్థాన్ రాష్ట్రం మస్తుంగ్ జిల్లాలోని మదీనా మసీదు వద్ద శుక్రవారం ఈ పేలుడు జరిగింది. ఈ దాడిలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న డీఎస్పీ నవాజ్ గాష్కోరి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ ప్రవక్త జయంతి (ఈద్ మిలాదున్ నబీ) సందర్భంగా ర్యాలీ నిర్వహించేందుకు స్థానికులంతా జిల్లాలోని మదీనా మసీదు దగ్గర గుమిగూడారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి డీఎస్పీ కారు దగ్గరగా వెళ్లి తనను తాను పేల్చుకున్నాడు. శక్తిమంతమైన బాంబు పేలుడు ధాటికి 55 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్నామని సిటీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ మహ్మద్ జావెద్ లెహ్రీ తెలిపారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉందని జిల్లా వైద్యాధికారి రషీద్ మహ్మద్ సయీద్ చెప్పారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై బలూచిస్థాన్ తాత్కాలిక సమాచార మంత్రి జాన్ అచక్‌జాయ్ స్పందించారు. సహాయక బృందాలను ఘటనా స్థలానికి పంపించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని కెట్టాకు తరలించామని చెప్పారు. అన్ని ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీని విధించామని వెల్లడించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని అరెస్టు చేయాలని బలూచిస్థాన్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అలీ మర్దాన్ డోమ్?కీ అధికారులను ఆదేశించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇస్లాం శాంతిని కోరుకునే మతమని.. ఇలాంటి విధ్వంసకర ఘటనలకు పాల్పడే వారు ముస్లింలు కాదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు సంతాప దినాలను ప్రకటించారు. ఈ ఘటనను పాకిస్థాన్? హోం మంత్రి తీవ్రంగా ఖండించారు. క్షతగాత్రులకు సహాయం చేసేందుకు అన్ని వనరులను ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ



ఘటనతో కరాచీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పండగ వేళ అన్ని ఈద్ మిలాదున్ నబీ ఊరేగింపుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని.. పోలీసులందరూ అప్రమత్తంగా ఉండాలని కరాచీ ఇన్?స్పెక్టర్? జనరల్? ఖదీమ్? హుస్సేన్ ఆదేశించారు. మస్తుంగ్ జిల్లాలో పదిహేను రోజుల్లో ఇది రెండో ఘటన అని అధికారులు తెలిపారు.

## జనగామ టికెట్ ఇంకా ప్రకటన జరగలేదు

- జనగామ టికెట్ ఇంకా ప్రకటన జరగలేదు
- జనగామలో పల్లా వర్గమో, మరో వర్గమో లేదు
- మనమంతా కేసీఆర్ వర్గం ఉంది
- పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



జనగామ,సెప్టెంబర్29 : కాంగ్రెస్, టీడీపీ లాంటిపార్టీలు పాలించాయి, కానీ ఎవడైనా పథకాలు ఇచ్చాయా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ టికెట్ ఇంకా ప్రకటన జరగలేదు.. కానీ, నాకే అని చెప్పారు.. ప్రకటన కాగానే వస్తాను అంటూ ఆయన పేర్కొన్నారు. గ్రామల్లో, వార్డుల్లో, మండలల్లో, జనగామ, చేర్యాల పట్టణాల్లో ప్రణాళిక బద్దంగా ముందుకు పోదామని చెప్పారు. సోషల్ మీడియా వారియర్లకు పథకాలపై అవగాహన ఉండాలి.. విమర్శకు ప్రతి విమర్శతో కాకుండా.. బూతుకు బూతుతో కాకుండా సరైన సమాధానం చెప్పాలి అని పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల్లో సోషల్ మీడియా ఏ విధంగా పాల్గొనాలనేది మాత్రమే ఈ సమావేశం అని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అందరితో రెగ్యులర్ గా టచ్ లో ఉంటా.. లెక్కలతో సమాధానం చెప్పాలి.. సోషల్ మీడియాలో పని చేయాలనే ఉత్సాహం ఉన్నవారిని తీసుకుంటాం.. జనగామ టికెట్ ప్రకటన వచ్చిన తర్వాత కూడా పార్టీ నిర్ణయం ఏదైనా శిరోధార్యంగా పనిచేయాలి అని ఆయన తెలిపారు. జనగామలో పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్గమో, మరో వర్గమో లేదు.. మనం అందరం ముఖ్యమంత్రి కేసీఆర్ వర్గం అని ఆయన పేర్కొన్నారు. ఇక, జనగామలో బీఆర్ఎస్ లో సోషల్ మీడియా వార్ జరుగుతుంది. జనగామలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి వెళ్లడంతో నియోజకవర్గ క్యాడర్, సోషల్ మీడియా వారియర్స్ తో అంతర్గతంగా సమావేశం నిర్వహించారు. ఇక, పల్లా రాజేశ్వర్ రెడ్డి రాకపై ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వర్గీలు ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అనుమతి లేకుండా సమావేశం నిర్వహిస్తే క్యాడర్ లో అయోమయం నెలకొంటుందని సోషల్ మీడియాలో పల్లాకు వ్యతిరేకంగా పోస్టులు వైరల్ చేశారు. ఇప్పటికే జనగామ బీఆర్ఎస్ లో పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన వాట్సాప్ గ్రూపులు వేలిశాయి.

## బీజేపీని ఇరకాటంలో నెట్టడానికి బీఆర్ఎస్ కుట్రలు

- బీజేపీని ఇరకాటంలో నెట్టడానికి బీఆర్ఎస్ కుట్రలు
- కేసీఆర్ కి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు
- ట్రిపుల్ ఆర్‌కు భూ సేకరణ చేయని రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్రనికిచ్చిన కేంద్రం నిధులపై బహిరంగ చర్చకు కేసీఆర్ సిద్ధమా
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సవాల్
- నాకు కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ అవసరం లేదు



హైదరాబాద్,సెప్టెంబర్29 : నాకు కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ అవసరం లేదు అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ తీసుకువచ్చాను.. కనీసం భూ సేకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు.. ప్రధాన మంత్రితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి కనీసం సీఎం కేసీఆర్ రావడం లేదు.. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు అవసరమా?.. అని ఆయన ప్రశ్నించారు. బీజేపీని ఇరకాటంలో నెట్టడానికి బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారు.. పసుపు బోర్డ్ పై వెయిట్ అండ్ సీ.. దున్నపోతుకు గడ్డి వేసి.. ఆవుకు పాలు ఇవ్వమంటే ఎలా ఇస్తుంది.. రాజకీయాలపై ఉన్న శ్రద్ధ కేసీఆర్ కి తెలంగాణ ప్రజలపై లేదు.. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏమిచ్చిందో గన్ పార్క్ దగ్గర కేసీఆర్ తో బహిరంగ చర్చకు సిద్ధం అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఇక, అక్టోబర్ 1న ప్రధాని మోడీ 13,545 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జక్లేర్ టు కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రజలకు అంకితం చేయనున్నారు. దీని ద్వారా గోవా నుంచి హైదరాబాద్ 120 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.. కాచిగూడ-రాయచూర్ డెమో సర్వీస్ ప్రారంభం కానుంది.. 6,404 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. రూ. 2,661 కోట్ల వ్యయంతో నిర్మించిన హసన్-చర్లపల్లి హెచ్పీసీఎల్ పైప్ లైన్ ను ప్రజలకు మోడీ అంకితం చేస్తారు అని కిషన్ రెడ్డి అన్నారు. 13 లక్షలమంది ఎల్పీజీ కనెక్షన్లు పొందే కెపాసిటీ.. తెలంగాణలో 230 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఉంటే 130కి.మీ మేర పాలమూరు జిల్లాలోనే ఉంది.. ,932 కోట్లతో తెలంగాణ-నెల్లూరు కృష్ణపట్నం మధ్య మల్టీ ప్రొడక్ట్ పైప్ లైన్ నిర్మాణం చేయబోతోంది కేంద్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ల్ ఆఫ్ ఎకనమిక్స్, ల్ ఆఫ్ మాథమెటిక్స్, స్కూల్ ఆఫ్ స్టాటిస్టిక్స్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్, స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ భవనాలను మహబూబ్‌నగర్‌నుంచి వర్చువల్‌గా ప్రధాని మోడీ ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇక, మరో వైపు వచ్చే నెల 3న నిజామాబాద్ జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా 8,021 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంఖుస్థాపనలు చేయనున్నారు అని కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్టీపీసీ ప్రాజెక్ట్ మొదటి దశలో 800మెగావాట్ల ప్రాజెక్టును అంకితం చేస్తారు.. 680 మెగావాట్లు తెలంగాణ అవసరాలకే ఉపయోగించడం జరుగుతుంది.. రెండోదశ 800మెగావాట్ల ప్లాంటే వచ్చే డిసెంబర్ కల్లా అందుబాటులోకి రానుంది అని ఆయన చెప్పారు. అల్ట్రా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో ప్రాజెక్ట్ తక్కువ ఖర్చుతో ప్రొడక్షన్.. దేశంలోని అన్ని ఎన్టీపీసీల్లోకెల్లా అత్యంత ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్న తొలి ప్రాజెక్ట్ ఇది.. బొగ్గు వినియోగం తక్కువ 2 తక్కువ విడుదల దీని యొక్క ప్రత్యేకత అని పేర్కొన్నారు. 100 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ వాటర్ ఫ్లోటింగ్ ప్రాజెక్ట్ కూడా ప్రత్యేకంగా తెలంగాణలో నిర్మించామని కిషన్ రెడ్డి వెల్లడించారు

## అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ సమ్మె విరమణ

### చాడ వెంకటరెడ్డి, అంగన్ వాడి యూనియన్ ప్రతినిధులు



హైదారాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజా మంటలు) : గత 19 రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం నిరవధికంగా చేస్తున్న సమ్మెను రాష్ట్ర అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్(ఏ.ఐ.టీ.యు.సీ.,సీ.ఐ.టీ.యు.) ప్రతినిధులు విరమించారు.శుక్రవారం మంత్రుల నివాసంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తో సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతిని ధులు సమా వేశమయ్యారు.ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమ్మె చేయాల్సి వచ్చిన పరిస్థితులను, సమస్యలను, డిమాండ్లను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వినోద్ కుమార్ హామీనిచ్చి.. సమ్మెను విరమించాలని సూచించారు. వినోద్ కుమార్ హామీ మేరకు సమ్మె విరమిస్తున్నట్లు అంగన్ వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ( ఏ.ఐ.టీ.యు.సీ., సీ.ఐ.టీ.యు.) నాయకులు జయలక్ష్మి, సా, కరుణ కుమారి, చందన, రజిత, పద్మ, వెంకటమ్మ, యూసుఫ్, సమ్మయ్య ప్రకటించారు.

## త్వరలో కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం' ఐదో విడత నిధుల విడుదల**

అమరావతి,సెప్టెంబర్29 : విజయవాడలోని విద్యాధరపురం స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం బటన్ నొక్కి వాహనమిత్ర లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. 2,75,931 మంది ఖాతాల్లోకి రూ.10 వేలు చొప్పున జమ అయ్యాయి. వాహన మిత్రతో ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు లబ్ది పొందారు. లబ్ధిదారుల ఖాతాల్లో ఏటా రూ.10 జమ అవుతాయన్న విషయం తెలిసిందే. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు అండగా నిలిచేందుకే ఈ పథకంని సీఎం జగన్ తీసుకొచ్చారు. ఆటోడ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కా ధరించిన ఏపీ సీఎం వైఎస్ జగన్ సభలో మాట్లాడారు. 'బతుకు బండి లాగడానికి ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల కోసమే ఈ పథకం తీసుకొచ్చాం. వాహనం ఇన్యూరెన్స్, ఇతర ఖర్చుల కోసమే వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం. ఇవాళ రూ.276 కోట్ల రూపాయలు జమ చేస్తున్నాం. వైఎస్ఆర్ వాహన మిత్రతో ఒక్కొక్కరికీ రూ.50 వేలు లబ్ది జరుగుతోంది. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం అమలు చేస్తున్నందుకు గర్వపడుతున్నా. ఇది జగనన్న ప్రభుత్వం కాదు.. ఇది మీ అందరి ప్రభుత్వం' అని అన్నారు. 'మీ వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఉంచుకోండి. ఎంతోమంది ప్రయాణికులకు మీరు సేవలందిస్తున్నారు. జగనన్న సురక్ష ద్వారా అవసరమైన సర్టిఫికేట్లు ఇంటికే అందిస్తున్నాం. పథకాలన్నీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నాం. అవినీతికి తావులేకుండా పథకాలను అందిస్తున్నాం.

# అక్టోబర్ 5న మెగా డెయిరీ ప్లాంట్ ప్రారంభం

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్29 : తెలంగాణ విజయ డెయిరీకి చెందిన మెగా డెయిరీ ప్లాంట్‌ను అక్టోబర్ 5 వ తేదీన ప్రారంభించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో విజయ డెయిరీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డెయిరీ చైర్మన్ సోమా భరత్ కుమార్ గుప్తా, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార్ సిన్హా, డెయిరీ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా రావిర్యాల్ లో 250 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 5 నుంచి 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో మెగా డెయిరీని నిర్మించినట్లు వివరించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మెగా డెయిరీ ప్రారంభంతో విజయ ఉత్పత్తుల ఉత్పత్తి సామర్థ్యం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.దీనిని దృష్టిలో



ఉంచుకొని మార్కెటింగ్ వ్యవస్థ ను మరింత బలోపేతం చేయాలని, మరిన్ని విజయ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలను సిద్ధం చేయాలని పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార సిన్హాను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రైతుల నుంచి పాల సేకరణ, రవాణా, ఉత్పత్తుల మార్కెటింగ్ తదితర కార్యకలాపాలు సులువుగా నిర్వహించుకొనేందుకు రాష్ట్రంలో 6 జోన్ లను ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాలకు విజయ పాలను సరఫరా చేసే విధంగా ఆ శాఖ కు చెందినా అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. విజయ డెయిరీ నేడు 800 కోట్ల రూపాయలకు పైగా టర్నోవర్ కు చేరుకుందని, ఇది ఎంతో గర్వకారణం అన్నారు. విద్యుత్ వినియోగంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకొనే దిశగా సోలార్ విద్యుత్ వినియోగంపై దృష్టి సారించాలని ఆదేశించారు. విజయ డెయిరీ బ్రాండ్ తో నకిలీ ఉత్పత్తులు మార్కెటింగ్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# డీ లిమిటేషన్ అన్యాయాలపై చర్చ మొదలవ్వాలి !

దేశ జనాభాకు అనుగుణంగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు ఎప్పుడో పెరగాల్సి ఉంది. కానీ ఈ సీట్లు పెరగడం లేదు. సరికదా కేంద్రంలో పాలన చేసిన పార్టీలన్నీ కాలయాపన చేస్తూ వచ్చాయి. సీట్లు పెరిగితే తమకు ఎక్కడ ముప్పు వస్తుందో అన్న ఆలోచనలో పాలక పార్టీలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన కత్తి మీద సాములాంటిది. ఇది ఎన్నో కీలక రాజకీయ పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంది. దీనికితోడు జనాభా కూడా పాపం పెరిగినట్లు పెరుగుతోంది. జనాభా కంట్రోల్ చేయడంలో కొన్ని రాష్ట్రాలు బాగా కృషి చేస్తుంటే..బీహార్, బెంగాల్ వంటి రాష్ట్రాలు అస్సలు పట్టించుకోవడం లేదు. అంతెందుకు గణాంకాల ప్రకారం ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. దక్షిణాదిలో జనాభా నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. ఈ క్రమంలో అక్కడ డీలిమిటేషన్ జరిగితే అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఇతర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా నియంత్రణలో కృషి చేస్తున్న తమకు అన్యాయం జరిగేలా ఉందని ఇటీవల తెలంగాణ మంత్రి కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాకుండా దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పంపిణీలో అన్యాయం జరుగుతుందని కూడా అన్నారు. నిజంగానే ఇది ఆలోచించాల్సిన విషయం. కేరళ లాంటి రాష్ట్రాలు అక్షరాస్యత,జనాభా నియంత్రణలో ముందున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే దేశ జనాభా 140 కోట్లకు చేరినందున వారికి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించే వారి సంఖ్య కూడా పెరగాలని కోరుకుంటున్నారు. అందుకే జనాభా ప్రాతిపదికన విభజించి 846 నియోజకవర్గాలు చేయాలన్న ఆలోచన ఉంది. అలా చేస్తే.. ఒక్క యూపీకే 143 లోక్ సభ సీట్లు వస్తాయి. మొత్తం దక్షిణాదికి 160 వరకూలోక్ సభ సీట్లు ఉంటాయి. అంటే... మొత్తం దక్షిణాది అంతాకూడా యూపీతో పోటీపడదన్న మాట. దీంతో పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోవడం ఖాయం అన్న ఆందోళన మరోవైపు వెన్నాడుతోంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నియోజకవర్గాల పునర్వి భజనకు జనాభాను ప్రాతిపదికగా తీసుకోకూడదని డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో జనాభాను నియంత్రించడంలోనే కాకుండా మానవ అభివృద్ధి సూచికల్లో కూడా దక్షిణాది రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. జనాభా లెక్కల ఆధారంగా చేసే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కత్తి దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతోంది. మహిళా రిజర్వేషన్‌బిల్లు ఆమోదించిన తరువాత జరిగే తొలి జనగణన తరువాత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి.. మహిళా రిజర్వేషన్‌లను అమలు జరుపుతామని లోక్‌సభలో కేంద్రం ప్రకటించింది. దీంతో.. మళ్లీ నియోజక వర్గాల పునర్విభజన అంశం తెరమీదకు వచ్చింది. జనాభానే ప్రాతిపదికగా తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని ఇప్పటికే అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఎంపీ స్థానాలకు 1971 నాటి జనగణన ప్రాతిపదిక. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు ప్రస్తుతం 129 లోక్‌సభ స్థానాలున్నాయి. జనాభా లెక్కలు తీసిన తర్వాత పునర్విభజనలో వీటి సంఖ్య 103కు పడిపోతుంది. ఉత్తరాదిలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్య పెరుగుతుంది. ప్రస్తుతం ఈ నాలుగు రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 174 కాగా పునర్విభజనతో వీటి సంఖ్య ఏకంగా 204 స్థానాలకు చేరుకుంటుంది. పశ్చిమబెంగాల్, ఒడిషా కూడా భారీగా నష్టపోతాయి. ప్రసుతం ఈ రెండు రాష్ట్రాలకు కలిపి 42 లోక్‌సభ స్థానాలుంటే.. కొత్తగా జరిగే పునర్విభజన తరువాత వాటి సంఖ్య 34కు పడిపోయే అవకాశం ఉంది. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు జరిపినందుకు దక్షిణాది రాష్ట్రాలు దారుణంగా నష్టపోతుండగా.. జనాభా నియంత్రణలో పూర్తిగా విఫల మై.. జనభా విస్ఫోటంతో నానా అవస్థలు పడుతున్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం లబ్ధి పొందడం దారుణం కాకా మరోటి కాదు. ఇదే విషయాన్ని కెటిఆర్ లెక్కలతో సహా విరించి..జరుగబోతున్న నష్టాన్ని ప్రజల ముందుంచారు. దక్షిణాది రాష్ట్రాల నేతలు కూడా ఇదే విషయంపై మండిపడుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకూడదని ఈ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజ నలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని హామీ ఇవ్వాలంటూ తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రధాని మోడీని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకు వచ్చిన సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన తరవాత అమలు చేయడం అని అందులో షరతు పెట్టింది. దీంతో ఈ నియోజకవర్గాల పునర్విభజన తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే దక్షిణాది పరిస్థితి ఏమిటన్నదానిపై చర్చలు ప్రారంభమయ్యాయి. దేశంలో జనాభా పెరిగిపోతోందని జనాభా నియంత్రణను మన ప్రభుత్వాలు చేపట్టాయి. జనాభాను నియంత్రించిన వారికి ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఉన్నాయి. ప్రజలు చిన్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా దక్షిణాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గింది. అభివృద్ధిలో ముందుకు వెళ్లింది. కానీ ఉత్తరాదిలో జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గలేదు... అక్కడి ప్రజలు జనాభా నియంత్రణ పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే.. నష్టపోయేది దక్షిణాది. లాభపడేది ఉత్తరాది. ఈ అన్యాయన్ని ఎలా సరిచేస్తారన్నదే ఇప్పుడు దేశం ముందున్న ప్రశ్న.

# స్వతంత్ర భారతావనిలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మూలం

## సెప్టెంబర్ 30...ఫజల్ అలీ కమిషన్ నివేదిక సమర్పణ దినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం, ముఖ్యమైన అంశం. దీని కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. 1955 సెప్టెంబర్ 30న ఫజల్ అలీ కమిషన్ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి పూర్వా పరాల గురించి తెలిపే ప్రయత్నం.

ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886 – 22 ఆగస్టు 1959)... 15 అక్టోబర్ 1951నుండి 30 మే 1952 సుప్రీం కోర్టు న్యాయ మూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా మరియు 1956 నుండి 1959 వరకు అస్సాం గవర్నర్‌గా ఉన్నారు. భారతదేశ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు.

బ్రిటీష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి వుంది. అవి ఇలా ఉన్నాయి.(1).పార్ట్ ఎ రాష్ట్రాలు (పాత బ్రిటీష్ ఇండియా ప్రావిన్సులు)...9 రాష్ట్రాలు: అస్సాం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్.(2).పార్ట్ బి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ఒప్పంద రాష్ట్రాల సమూహాలు)...9 రాష్ట్రాలు: హైదరాబాద్, జమ్ము అండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటియాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర, ట్రావెన్కోర్-కొచ్చిన్, వింధ్య ప్రదేశ్ (3).పార్ట్ సి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ప్రావిన్సులు)..10 రాష్ట్రాలు: అజ్మీర్, కూర్గ్, కూచ్ – బీహార్, భోపాల్, బిలాస్ పూర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపురబీ

(4).పార్ట్ డి (కేంద్రపాలిత ప్రాంతం)..అండమాన్ అండ్ నికోబార్ దీవులు. ఇవన్నీ బ్రిటీష్ వారి రాజకీయ, సైనిక, వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్వి భజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతిపాదనల్లో ఒకటి. 1920 నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సు లను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడి వుంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తా మన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మ్యాని ఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్తపాతం, హింస చోటు చేసు కోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, తొలి ఉపప్రధాని, గృహమంత్రి వల్లభ్ భాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకు వచ్చింది.

1948లో రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి), జె.ఎన్.లాల్ (న్యాయవాది), పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతి పదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజ నాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచనలను అధ్యయనం చేయడానికి జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలతో జేవీపీ కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటుకు ప్రస్తుతం సరైన సమయం కాదనీ, ఆ కమిటీ తేల్చి చెప్పింది.

డా. అంబేద్కర్ ధార్ కమిషన్‌కు ఒక మెమోరాండం సమర్పించారు (తేదీ 14 అక్టోబర్ 1948), భాషా ప్రావిన్సుల ఏర్పాటుకు మద్దతుగా, ప్రత్యేకంగా మరాఠీ – మహారాష్ట్ర మహారాష్ట్ర రాష్ట్రం బొంబాయి రాజధానిగా ఏర్పడింది. 1952 నాటికి, మద్రాస్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తెలుగు-మెజారిటీ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్ చాలా శక్తిమంతంగా మారింది. తెలుగు మెజారిటీ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్ చేస్తున్న కార్యకర్తలలో ఒకరైన పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 16 డిసెంబర్ 1952 న మరణించారు.

రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబర్ 29, 1953లో భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పున: సమీక్షించడంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమీషన్ లో ఫజల్ అలీ, కె.ఎం.పణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రూలు ఉన్నారు. తెలుగు-మెజారిటీ ఆంధ్ర రాష్ట్రం 1953 లో ఏర్పడింది. ఇది దేశవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తించింది, భాషా సంఘాలు ప్రత్యేక రాష్ట్రాల కోసం డిమాండ్ చేశాయి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ నివేదిక ప్రభుత్వం 30-సెప్టెంబర్ -1955 మధ్యాహ్నం అందుకుంది. ఈ కమిషన్ తన నివేదికలో....మూడు అంచెల (పార్ట్-ఎ/బి/సి) రాష్ట్ర వ్యవస్థను రద్దు చేయాలని, రాజప్రముఖ సంస్థ మరియు పూర్వ సంస్థానాలతో ప్రత్యేక ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఆర్టికల్ 371 ద్వారా భారత ప్రభుత్వంలో ఉన్న సాధారణ నియంత్రణను రద్దు చేయాలని, అండమాన్ నికోబార్, ఢిల్లీ మరియు మణిపూర్ 3 రాష్ట్రాలు మాత్రమే కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉండాలని, ఇతర పార్ట్-సి/డి భూభాగాలను పక్క రాష్ట్రాలతో విలీనం చేయాలని నివేదించింది. ఈ నివేదిక 14 డిసెంబర్ 1955 న లోక్ సభలో పెట్టబడింది. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నిటిని కేంద్ర ప్రభుత్వం 1956 నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం, 1956లో పరిగణనలోకి తీసుకుంది.

దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్ -ఎ,పార్ట్ -బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను



పునర్ వ్యవస్థీ కరించింది. ఫలితంగా 14 రాష్ట్రాలు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్ర ప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.1956 తర్వాత...గుజరాత్ (1 మే, 1960) 15వ రాష్ట్రంగా, నాగాలాండ్ (1 డిసెంబర్, 1963) 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. హర్యానా(1 నవంబర్, 1966)17వ రాష్ట్రంగా, 18వ రాష్ట్రంగా, మణిపూర్ (21 జనవరి, 1972) 19వ రాష్ట్రంగా, త్రిపుర (21 జనవరి, 1972) 20వ రాష్ట్రంగా, మేఘాలయ (21 జనవరి, 1972) రాష్ట్రంగా, సిక్కిం (16 మే, 1975) 22వ రాష్ట్రంగా, మిజోరాం (20 ఫిబ్రవరి, 1987) 23వ రాష్ట్రంగా, అరుణాచల్ ప్రదేశ్ (20 ఫిబ్రవరి, 1987)24వ రాష్ట్రంగా, గోవా (30 మే, 1987) 25వ, ఛత్తీస్‌గఢ్(1 నవంబర్, 2000) 26వ రాష్ట్రంగా, ఉత్తరాఖండ్ (9 నవంబర్, 2000) 27వ రాష్ట్రంగా, జార?ండ్ (15 నవంబర్, 2000) 28వ రాష్ట్రంగా జార?ండ్‌ను ఏర్పాటు చేశారు.తెలంగాణ (2 జూన్, 2014): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి 29వ రాష్ట్రంగా 10 జిల్లాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడిపోయింది. భారత దేశంలో ప్రస్తుతం మొత్తం 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# దురాశ దుఃఖానికి చేటు




రాఘవరావు అనే ఒక పెద్ద భూస్వామి. అతడు 100 ఎకరముల ఆ సామి. అతని పంట పొలాలలో పని చేస్తూ వేలమంది బ్రతుకుతున్నారు. రాఘవరావు పిలిస్తే పలికే వ్యక్తి రంగన్న. అతడు రాఘవరావు ఇంటిలో ఉండి అన్ని పనులు చూసుకుంటాడు, బజారులో కూరలు తేవడం, తోట పనులు, పశువుల సంరక్షణ, అన్నీ చేస్తూ ఉంటాడు. రంగన్న చాలా మంచి మనిషి. రంగన్న భార్య గడసరిది. దురాశ ఎక్కువ. రంగన్నని రోజు పెద్దాయన ఇంటికి కూరలు తెచ్చినప్పుడు వారి డబ్బులతో మనకి కూడా కూరలు తేవాలి, మరియు నీ జీతం ఎక్కువ పెంచమను అంటూ రోజు తగాదా పడుతుంది ఆమె.

కానీ,,! రంగన్న ఒక్కరోజు కూడా తన వ్యక్తిత్వాన్ని, మంచి బుద్ధిని పోగొట్టుకోలేదు.

రాఘవరావు రంగన్నని బాగా గమనించి, ఇలాంటి మంచి వ్యక్తి, ఇంత నమ్మకమైన వ్యక్తి ఎక్కడ దొరకదు అని మనసులో అనుకుంటా డు.ఒకరోజు రంగన్నని, అతడి భార్యని పిలిచి మన తోటలో ఒక ఇల్లు కడతాను ఆ ఇంటి పనిని మీరిద్దరూ దగ్గర ఉండి చేయించండి అని పెద్దాయన అన్నారు.రంగన్న అలాగే బాబు గారు...! అని ఇంటికి వెళ్లి తన భార్యతో ఇల్లు మాట చెప్పాడు. రంగన్న భార్య దగ్గర ఉండి తోటలో ఇల్లు పని ఇద్దరం చేయిద్దాం అని ఒప్పుకుంది.తోటలో ఇల్లు కట్టడం ప్రారంభించారు ఇంటి పనికి కావాల్సిన డబ్బులు రంగన్నకి ఇచ్చాడు పెద్దాయన. రంగన్న భార్య అన్ని నాణ్యత తక్కువ ఉన్న వస్తువులు తెప్పించి ఇల్లు పని పూర్తి చేసింది. పెద్దాయన ఇచ్చిన డబ్బులు దురాశతో రంగన్న భార్య మిగులుచుకుంది. ఆ విషయం రంగన్నకి మాత్రం తెలియదు.బాబు గారు,..! ఇల్లు పని పూర్తి అయ్యింది అని చెప్పాడు రంగన్నఒకరోజు రంగన్నని అతడి భార్యని పిలిచి తోటలో ఇల్లు నీకోసమే కట్టించాను అని రాఘవరావు గారు చెప్పారు.ఒరేయ్ రంగన్న..! మా నౌకరీ అంతా నిస్వార్థ బుద్ధితో చేస్తున్నావురా! నేను ఎంత జీతం ఇస్తే అంతే తీసుకుంటున్నావు. నీలాంటి మంచి వ్యక్తికి నేను ఎప్పుడూ మరువలేను అందుకు సంతోషముతో ఇంటి తాళాలు తీసుకుని ఆనందంగా బ్రతకండి రా అని పెద్దాయన అన్నారు.రంగన్న భార్య ఒక్కసారిగా ఉలిక్కిపడింది...అప్పుడు రంగన్నతో తను చేసిన దురాశ పనిని చెప్పింది. నాకు తగిన శాస్తి జరిగింది అని బాధపడింది.అందుకే... (దురాశ దుఃఖానికి చేటు).... అన్నారు పెద్దలు. అని రంగన్న భార్యని గట్టిగా మందలించాడు.

**బల్ల కృష్ణ వేణి**
**పలాస, శ్రీకాకుళం జిల్లా**

# మంచి మనసు



అనగనగా రంగాపురం అనే పట్టణంలో పద్మ అనే అమ్మాయి ఉండేది. ఆ అమ్మాయికి తన చిన్నప్పుడే అమ్మానాన్నలు చనిపోయారు. అయితే తను అమ్మమ్మ దగ్గరి ఉండి ప్రభుత్వ బడిలో చదువుకునేది. అమ్మమ్మకు చాతకాక పోవడం వలన తనే రోజు బడినుండి వచ్చాక తను ఒక వ్యాపారస్థుడి వద్ద నుండి నీళ్ల ప్యాకెట్లు, బాటిళ్లు అమ్మేది. అవి అమ్ముడు పోతే అతను డబ్బులు ఇచ్చేవాడు. లేకపోతే లేదు. ఒక రోజు ఒకతను రోడ్డుపై వెళ్తుండగా స్పృహ తప్పి పడిపోతాడు. కానీ అతన్ని ఎవరు పట్టించుకోరు. పద్మ అతడి ముఖంపై నీళ్లు చల్లి, తాగడానికి నీళ్లు ఇస్తుంది. అతడు డబ్బు లు ఇస్తాడు. కానీ పద్మ తీసుకోదు. పద్మ మంచి మనసుకు అతడు ఎంతో సంతోషిస్తా డు. అయితే అతనికి అదే ప్రాంతంలో ఒక మిర్చి బండి నడిపే వ్యక్తి. తనకు సహాయం చేసిన పద్మకు సహాయం చేయాలనుకుంటాడు. ఒక రోజు పద్మ వాటర్ బాటిల్ పట్టుకొని పోతుంటే ఆ మిర్చి బండి అతనికి కనబడుతుంది. వెంటనే అతను పిలుస్తాడు. తనకు ఒక ఆలోచన వస్తుంది. తన దగ్గర ఉన్న మంచి నీరు పారబోసి పద్మను అక్కడ కూర్చోమంటాడు. అక్కడికి వచ్చి మిర్చిలు తిన్న వారు అతడి దగ్గర మంచి నీరు లేకపోవడం వలన పద్మ దగ్గర వాటర్ ప్యాకెట్లు, బాటిల్ లు కొనుక్కొని తాగుతారు. ఆ రోజు పద్మ తెచ్చిన బాటిల్ లు అన్ని అయిపోతాయి. పద్మ ఎంతో సంతోషిస్తుం ది.మిర్చి బండి అతను పద్మను రోజు వచ్చి తన బండి దగ్గర వచ్చి నీళ్లు అమ్ముకొమ్మని చెపుతాడు. ఆ విధంగా పద్మకు లాభం వచ్చి మంచిగా బతుకుతారు. అందుకే మనం చేసిన సహాయం ఎప్పటికైనా ఏదో రూపంలో పనిచేస్తుంది.

**బి.లక్ష్మి గణేష్, 10వ తరగతి**
**జి.ప.ఉ.పా నర్సింహుల పల్లి**
**పెద్దపల్లిజిల్లా.**

# బిఆర్ఎస్‌ను దెబ్బతీసేలా చేరికలు

## మైనంపల్లి చేరికతో బిఆర్ఎస్‌కు మైనసే

## అసంతృప్తులకు గాలం వేస్తున్న కాంగ్రెస్

హైదరాబాద్,సెప్టెంబర్29 : బిఆర్ఎస్ అసంతృప్తులకు కాంగ్రెస్ వేదిక కాబోతున్నది. ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇప్పటికే తమ్మల చేరగా తాజాగా మైనంపల్లి కూడా పార్టీని వీడారు. ఆయినా బిఆర్ఎస్ చలించడం లేదు. మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లో చేరికతో హైదరాబాద్‌లో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాలతో ఇంకా ఒకట్రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కనీసం నాలుగు నియోజకవర్గాల్లో మైనంపల్లి ప్రభావితం చేస్తారని ఆయన ముఖ్య అనుచరులు కూడా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా ప్రభావం ఉంటుందని అంటున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన బిగ్ షాట్‌లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో వీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వీరందర్నీ సాదరంగా కాంగ్రెస్ పెద్దలు పార్టీలోకి ఆహ్వానించారు.

త్వరలోనే బీఆర్ఎస్‌లో టికెట్ రాని మరో ఇద్దరు సిట్టింగులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలియవచ్చింది. కాగా ఢిల్లీలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , సీనియర్ నేత షబ్బీర్ అలీ పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. మొత్తానికి చూస్తే.. తాజా చేరికలతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరినట్లయ్యింది. మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ తిరుగుబావుటా ఎగరేశారు. ఇక వేముల వీరేశం పరిస్థితి కూడా అంతే. కుంభం అనిల్ మాత్రం కాంగ్రెస్ నుంచి కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని మళ్లీ సొంత గూటికి వచ్చేశారు.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున 'కారు' గుర్తుపై పోటీచేయగా.. స్వతంత్ర అభ్యర్థికి 'ట్రక్కు' గుర్తు వచ్చింది. దీంతో కాస్త కన్ఫ్యూజ్ అయిన నియోజకవర్గ ప్రజలు ఇటు వేయాల్సిన ఓట్లు అటు వేయడంతో కాంగ్రెస్ తరపున పోటీచేసిన చిరుమర్తి లింగయ్యకు గెలిచి.. ఆ తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే.. ఈసారి చిరుమర్తికే కేసీఆర్ టికెట్ ఇవ్వడంతో తీవ్ర అసంతృప్తికి లోనైన వీరేశం కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు.

ఇక కంభం అనిల్ కుమార్ పక్కాగా గెలుస్తారని ఢిల్లీలోని హైకమాండ్‌కు వరుస నివేదికలు వెళ్లడంతో తిరిగి సొంత గూటికి తీసుకురావడానికి రంగంలోకి దిగిన రేవంత్ రెడ్డి.. పార్టీలోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేతలందరికీ దాదాపు టికెట్లు ఫిక్స్ అయినట్లుగా సమాచారం. మొత్తానికి చూస్తే.. తాజా చేరికలతో మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పార్టీ పెద్దలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీ కంటే ముందుగానే ఒకేసారి 115 స్థానాలకు గాను అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటనలు చ ఏయడం లేదు. తుమ్మల, మైనంపల్లి వెళ్లినా పట్టించుకోవడం లేదు.

టికెట్ రాని సిట్టింగులు, టికెట్ ఆశించి భంగపడిన ముఖ్యనేతలు, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు కారు దిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా.. తాజాగా బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది.

prajamantalau daily pages (30-09)F_times of varha main (13-2).qxd 9/30/2023 12:23 AM Page 4



## ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి పిలుపు**

**బతికేపల్లిలో శోభారాణి "కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల" ఇంటింటా ప్రచారం**



**పెగడపెల్లి సెప్టెంబర్ 29 ( ప్రజామంటలు):** కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని చెబుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు ప్రజల్లో మంచి ఆధరన లభిస్తుందన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాలను శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ సర్పంచ్ శోభారాణి ప్రచార చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ.... రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల నాయకత్వంలో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయమని శోభారాణి జ్యోస్యం చెప్పారు.

## అక్టోబర్ 1, 2 తేదీలలో తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు

**పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్**



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో... తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను అక్టోబర్ 1,2, తేదీలలో నిర్వహించనున్న కార్యక్రములకు సంబంధించి పోస్టర్, కరపత్రాలు, ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాంపియన్ షిప్ 2023 పోటీల నిర్వాహకులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో... తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను అక్టోబర్ 1, 2 తేదీలలో నిర్వహిస్తున్నట్టు కార్యక్రమం నిర్వాకులు, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సంతోష్ వివరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్స్ లో నిర్వహించనున్న జూనియర్, సబ్ జూనియర్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 600 మంది పైగా పాల్గొననున్నారని తెలిపారు. 37వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ స్థాయి క్యోరిగి విభాగంలో మరియు 11వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ స్థాయి పుమ్ సే విభాగంలోనూ మరియు 63వ రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్యోరిగి, పుమ్ సే విభాగంలోనూ అంతర్ జిల్లా స్థాయి పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తో పాటు జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మెన్ మంచాల కృష్ణ, అదక్షుడు కోల గంగారావు, ప్రధాన కార్యదర్శి జి. సంతోష్, ఉపాధ్యకుడు డా. కోటగిరి భూమేష్, ఐఆర్సిఎస్ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**నిమజ్జన సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పోలీస్ వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది అని నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 / 7 పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీల పై దృష్టి సారించామని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు, డీఎస్పీలు సురేష్,రవీంద్ర కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, సిసి ఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పాటు ఇతర శాఖల అధికారులు తదితర పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు నిరసన, ధర్నా




**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మొదటి రోజు సమ్మె బాట పట్టిన గ్రామపంచాయతీ కార్మికులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జీవో నెంబర్ 51 సవరించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, సఫాయి కార్మికులకు ప్రమాద బీమా ఇవ్వాలి, పాత పద్ధతిలోనే క్యాటగిరీలను కొనసాగించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాపూర్‌లో డబల్ బెడ్ రూంల రగడ

**అర్హులకు ఇండ్లు ఇస్తలేరు.. బంగళాలు ఉన్నోడికి డబల్ బెడ్ రూమ్ లా...?**

**గ్రామ సభను బహిష్కరించిన ప్రజలు.. వెను దిరిగిన అధికారులు**

**తహశీల్దార్ లను నిలదీసిన చిన్నాపూర్ వాసులు**

**బుగ్గారం/ జగిత్యాల జిల్లా (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో శుక్రవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల రగడ తో గ్రామ సభను బహిష్కరించి తహశీల్దార్ అధికారులను గ్రామస్తులు తిప్పి పంపించారు. చిన్నాపూర్ గ్రామంలో 39 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు. వాటి పంపిణీ కోసం 28 మంది అర్హుల జాబితా తో బుగ్గారం తహశీల్దార్ మాజిద్, ఇటీవల బదిలీ పై వెళ్లిన తహశీల్దార్ ఫారుక్, వారి సిబ్బంది చిన్నా పూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ దమ్మ లత శ్రీ నర్సింగం అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు. అర్హులైన నిరుపేదలు మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను నిలదీశారు. మీకు ఇండ్లు ఉన్నట్లుగా సమగ్ర సర్వే ఆన్ లైన్ లో నమోదు అయ్యాయని, ఆ సాంకేతిక కారణాలు హైదరాబాదు నుండి ప్రభుత్వం తొలగించాక ఇస్తామని అధికారులు తేల్చి చెప్పారు. ప్రస్తుతం 28మంది అర్హులు ఉన్నారనీ, వారి జాబితాను ప్రకటించారు. ఇందులో బంగళాలు ఉన్నోడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎలా మంజూరు చేశారని అధికారులపై గ్రామస్తులు, లబ్దిదారులు మండి పడ్డారు. వెంటనే వారి పేర్లను తొలగించి, ఇండ్లు లేని మా నిరుపేదలకు ఇవ్వాలని మొరపెట్టు కున్నారు. ఈ 28 మంది జాబితా వారికి కూడా ఇండ్లు ఇవ్వనీయమని గ్రామస్తులు ఖరా ఖండిగా అధికారులకు తేల్చి చెప్పి గ్రామ సభను బహిష్కరిం చారు. చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగి వెళ్లారు. విషయం తెలుసు కొని అక్కడికి వచ్చిన జర్నలిస్టు లతో పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. పూర్తిగా నడవలేని, ఇల్లు, ఎలాంటి ఆధారం కూడా లేని నిరుపేద వికలాంగుడనైన నాకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తాం: తహశీల్దార్ మాజిద్**







ఇట్టి సమస్యపై వివరణ కోరగా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి వివరాలతో కూడిన సమాచారం నివేదిక రూపంలో ఇస్తామని తహశీల్దార్ మాజిద్ తెలిపారు. ఉన్నతాధి కారుల నిర్ణయం మేరకే తదుపరి నిర్ణయం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు.

## ముల్కనూర్ సహకార సంఘ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**వివరాలు వెల్లడించిన ఎన్నికల అధికారి ఎం. నీరజ**





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘునందు 5 కార్యవర్గ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం ఎన్నికల అధికారి ఎం.నీరజ విడుదల చేశారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నాయి. కేవలం బ్యాంకులో సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే సహకార ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుంది. ఈ ఎన్నికల్లో 7409 మంది రైతులు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. నోటిఫికేషన్ వివరాలను ఎన్నికల అధికారి నీరజ పాత్రికేయులకు వెల్లడించారు. అక్టోబర్ 16 సోమవారం నామినేషన్ దాఖలు, 17 మంగళవారం నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరణ, జాబితా ప్రచురణ, 18 బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని అన్నారు. ఎన్నికలు అక్టోబర్ 30 సోమవారం సంఘ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు తర్వాత ఎన్నికైన డైరెక్టర్ల పేర్లు వెల్లడిస్తామన్నారు. 31 మంగళవారం రోజున ఖాళీ అయ్యే ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డితో పాటు ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఉన్నత పాఠశాలలో "ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల శ్రమదానం"





**కోరుట్ల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) వాలంటీర్లు సమిష్టిగా మెట్ పల్లి మండలంలోని మేడిపల్లి (పడమర) గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పెరిగిన పచ్చి గడ్డి,చెత్తా చెదారాన్ని పారలు, తట్టల సహాయంతో తొలగించారు. అదే విధంగా వర్షం కురిసిన కారణంగా పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను చేతుల సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ,గ్రామాల్లో ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గాంధీ మహాత్ముడు కలలు కన్న భారత దేశాన్ని రూపొందించడానికి ప్రజల్లో అవగాహన కలిగించటానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు.పిల్లలతోనే తల్లిదండ్రులలో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి, కళాశాల అర్థశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు కే. వేంకయ్య, ఆంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్, స్థానిక గ్రామ సర్పంచి పీ. తిరుపతి రెడ్డి, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ మణి, వాణి, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, పంచాయతీ రాజ్ ఏఈ. శశి తదితరులు పాల్గొన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో -ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా ( ఎస్ హెచ్ ఎస్) కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి కే. వెంకయ్య ప్రకటించారు.

## మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఎంఎస్ స్వామినాథన్' కు ఘననివాళి



**కోరుట్ల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** భారత దేశ హరిత విప్లవ పితామహుడు,వ్యవసాయ శాస్త్రవేత్త మనికుంబ సంబశివన్ (ఎం.ఎస్) స్వామినాథన్ (98) గురువారం రోజున మృతి చెందిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎం ఎస్ స్వామినాథన్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ,ఎం ఎస్ స్వామినాథన్ భారతదేశ ప్రజలందరికీ దేవుడయ్యాడని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎం ఎస్ స్వామినాథన్ చేసిన సేవలకు ప్రతిఫలంగా భారతదేశ ప్రభుత్వం పద్మశ్రీ,పద్మ భూషణ్, పద్మ విభూషణ్ వంటి అవార్డులను ప్రదానం చేసిందని గుర్తు చేస్తూ, ప్రపంచ స్థాయిలో అనేక అవార్డులను అందుకున్న మహనీయుడని కళాశాల అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే.వెంకయ్య కొనియాడారు. వరి, గోధుమ వంటి ఆహార పదార్థాల సమస్యను నివారించి, ప్రజలకు ఆపద్బాంధవుడిగా నిలిచారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఎం ఎస్ స్వామినాథన్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్, లెక్చరర్లు మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, గణేష్ బోధనేతర సిబ్బంది బాబు, లక్ష్మీనారాయణ, మునీర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షురాలుగా శ్రావణ్య దీప




**కోరుట్ల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కోరుట్ల పట్టణా ఉపాధ్యక్షులుగా శ్రావన్య దీప అడ్వకేట్ నియామం చేసినట్లు బీఎస్పీ కోరుట్ల అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మొహమ్మద్ ముజాహిద్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్య దీప మాట్లాడుతూ.... కోరుట్లలోని ఎస్సీ బీసీ మైనారిటీలకు ఏకతాటిపై తీసుకువచ్చి బీఎస్పీ పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన,తన నియామకానికి సహకరించిన కోరుట్ల పట్టణ అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్ తో పాటు కార్యవర్గాన్ని శ్రావణ్య దీప ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జగిత్యాల జిల్లా కన్వీనర్ రోజా రాణి అడ్వకేట్ కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్, కోరుట్ల ప్రధాన కార్యదర్శి బొల్లె అక్షయ్, ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు బొబ్బిలి కిషో, బి.వి.ఎఫ్. జగిత్యాల జిల్లా ఇంచార్జ్ రాంపల్లి బాలరాజు, నాయకులు సాయి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ పర్యటన, పకడ్బందీ ఏర్పాట్లు



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** రాష్ట్ర ఐటీ, శాఖ మంత్రి కేటీఆర్ ధర్మపురిలో పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్ జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ ఎగ్గడి భాస్కర్, కలిసి మాతా శిశు కేంద్రం, ఫైలాన్, హెలిప్యాడ్ కళాశాల మైదానాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. శుక్రవారం ధర్మపురిలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైలాన్ బహిరంగ సభాస్థలి, కావాల్సిన ఏర్పాట్లు, మాతా శిశు ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవాల్లో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కలెక్టర్, ఎస్పీ లకు దిశా నిర్దేశం చేసారు.

prajamantalau daily pages (30-09)F_times of varha main (13-2).qxd 9/30/2023 12:23 AM Page 5



# సహకార సంఘ సర్వసభ్య సమావేశం

## రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి
### సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి




**చిగురుమామిడి సెప్టెంబరు 29 ( ప్రజామంటలు):** రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సింగిల్విండో ఆధ్వర్యంలో అర్థ వార్షిక మహాసభ చైర్మన్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గత యాసంగి సీజన్ ల్లో 1,78,522.80 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చైర్మన్ తెలిపారు. సంఘంలో మొత్తం 459 మంది సభ్యులకు గాను 2 కోట్ల 88 లక్షల 46 వేల రూపాయలు ఋణమాఫీకి అర్హులై ఉండగా వీరిలో 330 మంది సభ్యులకు గాను 1 కోటి 95 లక్షల 39 వేయిల రూపాయలు ఋణమాఫీ వచ్చిందన్నారు.ఇంకా 129మంది సభ్యులకు గాను 93 లక్షల 7 వేల రూపాయలు ఋణమాఫీ రావలసి ఉందన్నారు. సంఘ సభ్యులకు దాదాపుగా 7కోట్ల రూపాయలను క్రాప్ లోన్ తోపాటు 2కోట్ల దీర్ఘ కాలిక రుణాలను, 61 లక్షల రూపాయల కర్షక మిత్రలోన్ ద్వారా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఎరువుల వ్యాపారం చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ సెంటర్ ల ద్వారా 11,870 యూరియ బస్తాలను, 534.15 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి కోరారు. రైతులు కోళ్ల పరిశ్రమగాని,ఇతర వ్యాపారాలకుగాని రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. సంఘ ఋణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడగలరని అధ్యక్షులు తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో, పాలకవర్గ సహాయంతో సంఘ సభ్యులు, రైతులు మండల పరిదిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘంను అభివృద్ధి భాటలో నడిపిస్తామని సంఘ అధ్యక్షులు జంగ వెంకట రమణారెడ్డి అర్ధవార్షిక సభకు తెలియజేసినారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, మాచమల్ల లక్ష్మి, అందే స్వామి, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, కూతురు రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పెరాల లక్ష్మి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు సాంబారి కొమురయ్య, కేడీసీసీ మేనేజర్ అనిత, సొసైటీ సీఈఓ నర్సయ్య, సంఘ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బ్యాటరీ మోటార్ సైకిల్ పంపిణి
### ఎంపిపి రవీందర్



**చొప్పదండి సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** మండల ప్రజా పరిషత్ కార్యాలయం చొప్పదండి ఆవరణలో అలింకో కంపెనీ ద్వారా దివ్యాంగులకు బ్యాటరీ మోటార్ సైకిల్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ పాల్గొన్నారు. అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ఇది ప్రభుత్వం దివ్యాంగులకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమని, వారి మనోధైర్యాన్ని పెంపొందించడానికి ,వారికి సరిపడు పరికరాలు మరియు బ్యాటరీ మోటార్ సైకిల్ లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమానికి జడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, మునిసిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ భూం రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, ఎంపీడీవో స్వరూప, సిడిపిఓ శ్రీమతి కస్తూరి, ఏసి డిపిఓ సౌందర్య, మున్సిపల్ కమిషనర్ శాంత కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఆప్షన్ సభ్యులు, అలింకో కంపెనీ బాధ్యులు, ట్రై మోటార్ సైకిల్ లబ్ధిదారులు, దివ్యాంగులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన సమ్మె కొనసాగుతోంది.. ఈసందర్భంగా ఆశ వర్కర్లు, నాయకురాలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ. 26,000 లకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ఆశాలకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని. ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు ఇవ్వాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వని కోరారు.

## స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని
### 74 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక రిలే దీక్షలు



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక రిలే దీక్షలు 74 రోజులుగా కొనసాగుతు న్నాయి. ఈ సందర్భంగా సీపర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ.... గత 30, 40 సం. రాలుగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులర్ చేయాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని, బేషరతుగా రెగ్యులర్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అర్హతను బట్టి స్వీపర్ల అందరిని ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులో భర్తీ చేయాలని కోరారు. 74 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నామని అయినప్పటికీ సీపర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ సీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## వర్షకొండలో భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** మండలం వర్షకొండ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం శంకుస్థాపన, మరియు భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన, గౌరవ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఎమ్మెల్యే మాట్లాడు తూ.. 2018 సంవత్సరంలో బీడీ పిఎఫ్ ఉన్నవారికి కచ్చితంగా బీడీ పెన్షన్ వచ్చే అవకా శం ఉందన్నారు. డాక్టర్ సంజయ్ యువతను ప్రోత్సహిస్తూ యువతకు ఉద్యోగం వచ్చే విధంగా మంత్రి కేటీఆర్ సంజయ్ క్లాస్మేట్ కావడం వల్ల వారికి ఇద్దరి మధ్య ఉన్న సంబంధం తో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉన్నాయి, కనుక డాక్టర్ సంజయ్ ని నిండి మనసుతో ఆశీర్వదించి గెలిపించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజలా భీమాశ్వరి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ రమేష్, సర్పంచ్ శ్యామల తుకారాం, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు పొనుకంటి వెంకట్, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు దశరథ్ రెడ్డి, నాయకులు సురేష్ రెడ్డి, దోమకొండ చిన్న రాజన్న, సల్వాల రమేష్, దశ గౌడ్, భగత్ సింగ్ యూత్ సభ్యులు, నేమూరి సత్యనారాయణ, జెడి సుమన్, పార్టీ కార్యకర్తలు, ప్రవీణ్ పంతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘ సమావేశం



**జగిత్యాల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అక్టోబర్ 2న సర్వసభ్య సమావేశాన్ని సంఘ భవనం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ తెలిపారు. రాష్ట్ర, జిల్లా మరియు పట్టణ గ్రామీణ పరిధిలోని వంజరి కులస్తులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేష్, ప్రధాన కార్యదర్శి కొండల్ కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ లు పిలుపునిచ్చారు.

## బీజేపీలో చేరిన డా. రఘు



**కోరుట్ల సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, డాక్టర్ రఘు నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. డాక్టర్ రఘుకు బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.... కోరుట్ల నియోజకవర్గ ప్రముఖ వైద్యులు సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు భారతీయ జనతా పార్టీ రావడం జరిగింది ఇంతకుముందు కూడా బిజెపిలో ఉన్నారని అన్నారు డాక్టర్ రఘును మనస్ఫూర్తిగా స్వాగతం పలికారు డాక్టర్ రఘు బిజెపిలో చేరడం వల్ల కోరుట్ల నియోజకవర్గంలో అలాగే చుట్టుప్రక్క గ్రామంలో భారతీయ జనతా పార్టీకి మంచి బలం చేకూరుతుందని అన్నారు. అలాగే బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ మాట్లాడుతూ డాక్టర్ రఘు కోరుట్ల నియోజకవర్గంలో ప్రజల డాక్టర్ గా అనేక సంవత్సరాలుగా వేలాది మందికి వైద్యం అందిస్తున్న డాక్టర్ రఘు భారతీయ జనతా పార్టీ అధికారంలో తేవడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, మర్రి పోచయ్య, ఆకుల లింగారెడ్డి, నరేందర్ రెడ్డి చింతల శ్రీకర్ గౌడ్, పన్నాల లకుపతి, గుంటుక రవి, చెట్లపెల్లి దేవేందర్ గౌడ్, తొంగిటి రమేష్, గడ్డం శివారెడ్డి, పెద్ది గంగారెడ్డి పెండెం లింబాద్రి, పిన్నంశెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద గణేశ నిమజ్జనంలో తన చంటి పాప తో విధులు నిర్వహించిన జగిత్యాల రూరల్ మహిళా కానిస్టేబుల్ శ్రీలత.**

## క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించాలి
### జెడ్పి చైర్ పర్సన్ విజయ

**హుజూరాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** క్రీడలను, క్రీడాకారులను మనమంతా ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతీ, యువకులు క్రీడల పట్ల ఆసక్తితో వివిధ క్రీడల్లో పాల్గొంటున్నారని కానీ పట్టణాల్లో క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెద్దగా ఉండడం లేదని అన్నారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు క్రీడాభిమానులు కృషి చేయాలని అన్నారు. క్రీడల వల్ల వారిలో మానసిక స్థైర్యం, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన వారికి అభినందనలు తెలియజేశారు రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి జెడ్పి తరపున సహకారం అందిస్తానని ఆమె అన్నారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని అన్నారు క్రీడల అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్వహిస్తుందని అన్నారు కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.... క్రీడల వల్ల శారీరక దృఢత్వం



పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సిహెచ్ జనార్దన్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్జీఎఫ్ కార్యదర్శి పోతన శ్రీనివాస్, పెటా జిల్లా అధ్యక్షులు ఏ శ్రీనివాస్, ట్రస్మా హుజురాబాద్ మండల అధ్యక్షులు బత్తుల రాజ్ కుమార్, దాసరి కోటేశ్వర్ యాదవ్, పీడీలు కొన్ని రాజిరెడ్డి వెంకట్రెడ్డి, పిఈటిలు యేముల రవికుమార్, శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, జ్యోతి శ్రీనివాస్, అనిల్ కుమార్, కౌడగాలి శ్రీనివాస్, శోభారాణి, నరసయ్య, బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిజిఎఫ్ ద్వారా రేణుక ఎల్లమ్మ దేవాలయ అన్వేటి మండపానికి 50 లక్షలు
### ఆలయ ఈవో పి. కిషన్ రావు



**హుస్నాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయంలో 29/9/2023 పౌర్ణమి రోజున సి జి ఎఫ్ ద్వారా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అన్వేటి మండపానికి 50 లక్షలు హుస్నాబాద్ శాసనసభ్యులు వి. సతీష్ కుమార్ కృషితో మంజూరు చేశారని పి. కిషన్ రావు తెలిపారు, శంకుస్థాపన కూడా ఎమ్మెల్యే చేశారని అలాగే పనులు ప్రారంభించడం కోసం ఇప్పటికే ఉన్న మాత దేవాలయం గండదీపం అలాగే ఫోర్టీకో రేకుల మండపం తొలగించుటకు మహాగణపతి పూజ పుణ్యాహవాచనం శ్రీయంత్ర స్థాపన శక్తి హెూమము వాస్తు బలిహరణ దృష్టి కుంభం కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు ఆలయ ఈవో చైర్మన్ తెలిపారు. అలాగే త్వరలో అన్వేటి మండప నిర్మాణాన్ని ప్రారంభించి వచ్చే జాతర నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, ఆలయ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పి. సమ్మయ్య, పచ్చిమట్ల స్వప్న బత్తిని లక్ష్మయ్య నమిలిగొండ రాజయ్య పూదరి చంద్రమౌళి గడిపే వీరయ్య ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ, సిబ్బంది నీల కుమారస్వామి, పి. హనుమంతు, జి. రమేష్, పి. రాజయ్య, కొత్తకొండ దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల క్రమశిక్షణతోనే సంస్థకు లాభాలు
### కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత




**హుజూరాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ఆర్టీసీ ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడంతో పాటు అవార్డు సాధనకు పోటీ పడాలని అప్పుడే సంస్థ లాభాల బాటలో ప్రయాణిస్తుందని టీఎస్ ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లోని డిపోలో ప్రగతి చక్రాల పురస్కార ప్రదానోత్సవంలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డుతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ డిపో, రీజియన్ స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో మరిన్ని అవార్డులు సాధించడంపై ఉద్యోగులు దృష్టి సారించాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఉద్యోగులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వంలో విలీనంతో ఉద్యోగులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. హుజురాబాద్ డిపో మరింత లాభాల్లో నడిచేలా అధికారులు, ఉద్యోగులు కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. అర్పిత, ఎస్టిఐ మురళి, ఎమ్మెఫ్ కె. సమ్మయ్య, సూపర్వైజర్లు ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిఎంకె ఫౌండేషన్ ఉదారత తాగునీటి కోసం హైస్కూల్లో బోరు



**జమ్మికుంట సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్పందించిన పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ గతంలో హైస్కూల్లో బోరును వేయించడం జరిగింది. ఈరోజు పిఎంకె ఫౌండేషన్ వారు 30 వేల రూపాయల విలువ చేసే నూతన మోటర్ ను కొనుగోలు చేసి కొరపెల్లి హైస్కూల్ కు అప్పగించగా హై స్కూల్ ప్రిన్సిపల్ సమ్మయ్య పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజిత్ కుమార్ గౌడ్, గండి యాదగిరి గౌడ్, గిరవెన రాజయ్య, తాటిగంటి వీరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఆగడాలు భరించలేక తనుగుల ఎంపీటీసీ రాజీనామా

**జమ్మికుంట సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లో రాజు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామాల పర్వం కొనసాగుతుంది మొన్న ప్రకటించిన 115 టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో హుజురాబాద్ నియోజకవర్గం నుంచి కౌశిక్ రెడ్డి పేరు అనౌన్స్ చేయడంతో తీవ్ర వ్యతిరేకత ఏర్పడడం అనేది జరుగుతుంది. కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి కరెక్ట్ గా లేకపోవడంతో ప్రజలలో చులకన అయితామనే భావన టిఆర్ఎస్ కేడర్ కు ఉంది. ఇటీవల తనుగుల ఎంపీటీసీ వాసాల నిరోషా రామస్వామిని పరుష పదజాలంతో తిట్టడంతో కౌశిక్ రెడ్డి పై కోపంతో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. భవిష్యత్తులో బీఎస్పీ పార్టీలో చేరి బహుజనుల అభ్యున్నతి కోసం తోడ్పడుతానని వాసాల రామస్వామి చెప్పడం జరిగింది. కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిలో మార్పు లేనట్లయితే రానున్నటువంటి రోజుల్లో పార్టీకి విపరీతమైన నష్టం జరిగే అవకాశం ఉందని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు.



# సామాజిక సేవే కొప్పుల చారిటెబుల్ ట్రస్ట్ పరమావధి

## గాంధీ టీ.ఎన్.జీ.వో. ఆధ్వర్యంలో ఘనంగా గణేశ్ నిమజ్జనం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 29 ( ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో టీ.ఎన్.జీ.వో. యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో తొమ్మిది రోజులు ఘనంగా వినాయక పూజలు నిర్వహించారు. నవరాత్రోత్సవాల అనంతరం గణేశుడి నిమజ్జన కార్యక్రమం నిర్వహించగా, ఇందులో టీ.ఎన్.జీ.వో. నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరి ంచిన వాహనంపై వినాయకుడిని ట్యాంక్ బండ్ కు తీసుకెళ్ళిన నిర్వాహకులు దారి వెంట పాటలకు నృత్యాలు చేస్తూ, అందరిని ఉత్తేజపరిచారు. గాంధీ సిబ్బంది సంప్రదాయబద్ధంగా అందరు ఏక రూపత దుస్తులు ధరించి ఆకర్శణీయంగా నిలిచారు. సిబ్బంది పిల్లలు కూడ ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొని, డ్యాన్సులు చేశారు. కార్యక్రమంలో టీ.ఎన్.జీ.వో ప్రెసిడెంట్ జీ.ప్రభాకర్, సెక్రటరీ ఎం.అమృత ప్రసన్నానంద్, ట్రెజరర్ కే.శ్రావన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు ఎం.ఏ.కలీమ్, అన్నే గోపాల్, మక్సూద్ అలీ, సరళ, జాయింట్ సెక్రటరీలు యూసుఫ్, సత్యనారాయణ, రహీమ్, విజయలక్ష్మీ, పి.భావన, ఆర్గనైజింగ్ సెక్రటరీ జనార్థన్, పబ్లిసిటీ సెక్రటరీ ఆర్.విశ్వనాథ్, రఘు, శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షరీఫ్, దేవానంద్ గౌడ్, బ్రహ్మం, నజీరా, అక్బర్ పాషా, నజీరుద్దీన్, హనీపుద్దీన్, ఆకాశ్ పాల్గొన్నారు.

## వినియోగంలోకి గాంధీ కొత్త డైటీటిక్స్ భవనం

### సెల్లార్ నుంచి కొత్త బిల్డింగ్ లోకి డైట్ కిచెన్




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ఎట్టకేలకు గాంధీ ఆసుపత్రి డైట్ క్యాంటీన్ కిచెన్ కష్టాలు తీరాయి. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఇటీవల హెల్త్ మినిస్టర్ టి. హరీష్ రావు ప్రారంభించిన ఆధునిక వసతులు కలిగిన డైటీటిక్స్ డిపార్ట్ మెంట్ నూతన భవనం శుక్రవారం నుంచి వాడుకలోకి వచ్చింది. కొత్త డైట్ కిచెన్ భవనంలో మిగిలిన కొన్ని మైనర్ పనులు పూర్తి కావడంతో శుక్రవారం సెల్లార్ లో ఉన్న డైట్ క్యాంటీన్ కిచెన్ ను కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసినట్లు సూపరింటెండెంట్ డా.రాజారావు తెలిపారు. కొత్త భవనంలో పూజలు చేసిన తర్వాత షిఫ్టింగ్ పనులను ప్రారంభించారు. ఇన్నాళ్ళు మెయిన్ బిల్డింగ్ సెల్లార్ లో ఉన్న డైట్ క్యాంటీన్ కిచెన్ లో పలు సమస్యలు ఉండేవి. ఇప్పుడు కొత్త బిల్డింగ్ లోకి షిఫ్ట్ కావడంతో ఇక డైట్ సమస్యలు తీరాయి. డ్రై, వెట్ స్టోర్ రూమ్ లతో పాటు కోల్డ్ స్టోరేజ్ వసతులు , కౌన్సిలింగ్ కు ప్రత్యేక గదులు ఉన్నాయి. భవనంలోని గదులన్నీ ఎక్కువ ఎత్తుగా నిర్మించడంతో గాలి, వెలుతురు బాగా రానుంది. భవనం చుట్టూ ప్రహరీగోడ తో పాటు టెర్రస్ పైన రిటెనింగ్ వాల్ నిర్మించాల్సి ఉంది. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజారావు, గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కే.కృష్ణమోహన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రొ. శోభన్ బాబు, ఆర్.ఎం.వో. లు డా. జయకృష్ణ, డా.వెంకటరమణ, డా. యోగేందర్, డా. సత్యరత్న, ప్రొ. సుభోధ్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, చీఫ్ డైటీషియన్ రమేశ్, డైట్ క్యాంటీన్ నిర్వాహకులు రవికుమార్, జీడీఎక్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శివాజీ పాల్గొన్నారు.

## గాంధీభవన్లో జరిగిన మానిఫెస్టో కమిటీ కసరత్తు

### పాల్గొన్న డా. షేక్ చాంద్ పాషా



**హైదారాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** గాంధీభవన్లో మానిఫెస్టో కమిటీ కసరత్తు, శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో, మానిఫెస్టో కమిటీ ముఖ్య అంశాల చర్చలో సామాజికవేత్తలతో పాటు సుదీర్ఘంగా చర్చించి ఎన్నారై సబ్జెక్ట్ మీద శ్రీదర్ బాబుతో ప్రత్యేక టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా భేటీ గల్ఫ్ లో, విదేశాల్లో వివిధ కారణాలవల్ల జైల్లో మగ్గుతున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు కి తెలపడం జరిగింది . ఇటీవల కాలంలో మలేషియా, లిబియా, థాయ్ లాండ్ తోపాటు ఇరాక్ దేశాలో ఏజెంట్ మోసాల వల్ల దేశాలు దాటుతూ జైల్లో మగ్గుతున్నవారు సంఖ్య వేలల్లో ఉన్నారని, వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు హామీ ఇచ్చి కచ్చితంగా చేస్తాము , ఎన్నారై అఫైర్స్ మేనిఫెస్టో ఈ అంశాలు చేసి ఇమిగ్రేషన్ సవరించి ప్రయత్నం చేస్తామని అదేవిధంగా చనిపోయిన ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం , ఎన్ఆర్ఐ ఫండ్ కింద ఇస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బాధితులకు 1లక్ష రూపాయిలు ఇవడం జరిగినది, గతం లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తానని మాట తప్పరు అని వెల్లడించారు. మా ముఖ్య డిమాండ్ యన్ ఆర్ ఐ పాలసీ డిక్లరేషన్, యన్.ఆర్.ఐ. వెల్ఫేర్ కమిషన్ , యన్ ఆర్ ఐ కోర్టు , యన్ ఆర్ ఐ పోలీస్ , యన్ ఆర్ ఐ హెల్ప్ లైన్ సెంటర్లుతో పాటు చనిపోయిన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం కావాలని టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా వారిని కోరారు. అనంతరం వాల్పోస్టర్స్ పరిశీలించి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కతో పాటు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

### రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్

### (రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** మానవతా దృక్పథంతో సామాజిక సేవ చేయడానికి మించిన ఆనందం ఉండదని, అది తమకు తమ తల్లిదండ్రుల పేరుతో నెలకొల్పిన ఎల్ ఎం కొప్పుల సామాజిక సేవా సంస్థ ద్వారా లభిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో నియోజకవర్గ స్థాయి ఆటో డ్రైవర్లు, యజమానులు, పారిశుధ్య సిబ్బందికి సంస్థ ద్వారా అందజేసే హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈసందర్భంగా నియోజక వర్గం లోని 7 మండలాల నుండి తరలివచ్చిన ఆటో డ్రైవర్, సాని టేషన్ సిబ్బందికి కి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ... తన జీవిత భాగస్వామి స్నేహాలత చైర్ పర్సన్ గా, చిన్న రుగ్మతలకు దవాఖానాలకు వెళ్లని ఆర్థిక స్తోమత లేని, ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేని వారికోసం సేవా సంస్థ ద్వారా నెలకు మూడు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి 2వేల మంది చొప్పున 12 ఏళ్లుగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నా మన్నారు. ఉద్యోగార్థులకు పోలీస్, గ్రూప్స్ పోటీ పరీక్షల కోసం 90 రోజుల పాటు ధర్మపురిలో ఉచిత భోజనంతో పాటు స్టడీ మెటీరియల్స్ అందించామని, పెద్ద కంపెనీలతో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రాష్ట్రంలోనే అధికంగా పుణ్య కార్యమని భావించి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 39వేల మందికి నేటి వరకు 80కోట్ల సాయం అందించామని వివరించారు. పెళ్ళిళ్ళు, దహన సంస్కారాలు, విద్య, వైద్య, పరంగా ఎందరికో సాయం చేశామని, విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ టీచర్లు, ఆటో డ్రైవర్లు, పారిశుధ్య కార్మికులకు తమ సంస్థ ద్వారా హెల్త్ కార్డులు అందజేయడం జరిగిందని, 40శాతం రాయితీ తో పెద్ద ఆసుపత్రులలో చికిత్స చేయించే అవకాశం, బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. ట్రస్ట్ ద్వారా హెల్త్ కార్డ్ లను ఇప్పించి పంపిణీ చేయడం ఎంతో ఆనందం, సంతృప్తినిస్తుందన్నారు. హెల్త్ కార్డ్ లు 48 ఆసుపత్రుల్లో పని చేస్తాయని ఈ కార్డ్స్ ద్వారా ఏ హాస్పిటల్ కు వెళ్లిన 40 శాతం డిస్కౌంట్ లభిస్తుందని మిగతా 60 శాతం బిల్లులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సమకూర గలవన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి జెడ్పీటీసీ అరుణ, మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధనా నిపుణులు ప్రొఫెసర్ స్వామినాథన్ సంతాప సభ




**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త అధ్వర్యంలో వ్యవసాయ పరిశోధనా నిపుణులు ప్రొఫెసర్ స్వామినాదన్ మృతికి సంతాప సభ అగ్రికల్చర్ గ్రైన్ మార్కెట్ అవరణలో నివాళులర్పించారు. స్వామినాధన్ చిత్రపటానికి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆదిసాయన్న, మంగళంపల్లి జనార్ధన్, పాతూరి సుగుణమ్మ, సోప్పరి సోమయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు అది సాయన్న మంగళంపల్లి జనార్ధన్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయ రంగం ప్రావీణ్యత పై పరిశోధన చేసి వ్యవసాయ రంగం ప్రసిద్ధి చెందిన ఘనత స్వామి నాడాన్ కే చెందిందని వ్యవసాయ రంగంకు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగం కార్మిక వ్యవస్థకు అభివృద్ధి వైపు అడుగులు వేయడం నేర్పిన పరిశోధకుడు. దేశానికే గర్వకారణంగా నిలిచారని,స్వామి నాదాన్ కమీషన్ దేశానికే తలమానికంగా నిలిచింది అని అంతటి ప్రాముఖ్యత కలిగిన వారు వ్యవసాయ రంగంకు కాకుండా దేశానికి పెద్ద దిక్కు కోల్పోయామని వారికి వారి కుటుంబానికి సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాంనాయక్, విజయ, తోకల యాదమ్మ, కిస్తమ్మ, సుశీల, బాల్నే రాములు, నాగరాజు, బుమల్ల ఐలయ్య, సిద్దులు, వీరస్వామి, రాజు, భూక్యా బిచ్చ, సింగరియా, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ లను కలిసిన కాంట్రాక్టు లెక్చరర్స్



**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాంట్రాక్టు లెక్చరర్స్ జెఎసి అధ్యర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ లను శుక్రవారం జనగామలో కలిశారు. ఒకేషనల్ విభాగంలో మిగిలిపోయిన 411 మంది ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా తగిన పరిష్కారం చూపమని ఎమ్మెల్సీలకు రిప్రెంటేషన్ ఇచ్చి కోరగా హరీష్ రావు ప్రత్యేకంగా సమావేశమై సమస్య గురించి చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఎవరు కూడా ఆధైర్య పడవద్దని త్వరలోనే పరిష్కారమై అందరికీ న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ ప్రవీణ్ కుమార్, శంకర్, ప్రియదర్శిని, రవిప్రసాద్, దిలీప్, రమేష్, థామస్, రవి, రేఖ, సమ్మయ్య, హరి శంకర్, మంజుల, మీన, వాణి పాల్గొన్నారు.



జగిత్యాల మున్సిపల్ ఆర్ పి లు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో కలిసి సిఎం కెసిఆర్ ఆర్.పి. ల జీతాలు 2 వేలు పెంచిన సందర్భంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.



జగిత్యాల నుండి మంచిర్యాల కు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ తాను బస్ లో మరిచిపోయిన సెల్ ఫోన్ ను నిజాయితీగా ప్రయాణికునికి బస్టాండ్ సిబ్బంది ఆధ్వర్యంలో అందించిన జగిత్యాల ఆర్టీసి డిపో కండక్టర్ నాగరాజు, డ్రైవర్ శ్రీనివాస్. ఆర్టీసి డ్రైవర్, కండక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికుడు.




జనగామ మండలం పెంబర్తి గ్రామంలో మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పంపర మల్లేశం తల్లి బుగ్గమ్మ మృతి. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవియాదవ్, మోటే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, పిట్టల సతీష్, పెంబర్తి వార్డు మెంబర్లు సంకటి యాదగిరి, గొలుసు దుర్గచలం, అంబలా సంపత్, గాజుల రాజు యాదవ్.

## పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాసం



**తరిగొప్పుల సెప్టెంబరు 29 (ప్రజామంటలు):** ఉమ్మడి (నర్మెట్ట, తరిగొప్పుల) మండల పిఎస్-ఎస్ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి పై డైరెక్టర్లు డిసిఓ కు అవిశ్వాస పత్రం అందించినట్లుగా డైరెక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ రైతులకు కావలసిన యూరియా సకాలంలో అందించక రైతుల ఇబ్బందులు పడుతున్నారని వరి ధాన్యా కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడ్డారని, 65 లక్షల రూపాయలతో తన సొంత గ్రామంలో గోదాం నిర్మించుకున్నాడని అన్నిట్లో అవినీతి జరిగిందని దీని దృష్టిలో ఉంచుకొని డైరెక్టర్ల మందరం అవిశ్వాస తీర్మానం పెట్టామని తెలిపారు. పిఎస్ఎస్ డైరెక్టర్లు అర్చన సుధాకర్ రెడ్డి నక్కగట్టయ్య ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ధర్మపురిలో గుబాళించిన భక్తి భావ పరిమళాలు

### భాగవత పురాణ ప్రవచన పరిసమాప్తి



**ధర్మపురి సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో స్థానిక సనాతన సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ పురాణ ప్రవచన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ప్రసిద్ధ పౌరాణికులు విశ్వనాథ శర్మ చేసిన శ్రీమద్భాగవత సప్తాహం పురాణ ప్రవచనాలకు ముగింపు పలికారు. స్థానిక శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సంయుక్త నిర్వహణలో శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో, నిర్వహించిన కార్యక్రమంలో చివరి రోజు రుక్మిణీ కళ్యాణయుక్త భాగవతాంతర్గత దశమ, ఏకాదశ, ద్వాదశ స్కందముల అంశాలను ఆమూలాగ్రంగా శ్రవణానంద భరితంగా చేసిన ప్రవచనాలు ఆబాల గోపాలాన్ని అలరించాయి. ప్రధానంగా ఋత్వికులు కొరిడే చంద్రశేఖర శర్మ, రఘునాథ శర్మ మధురామశర్మ, దేవస్థాన ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ, నంబి నరసింహ మూర్తి, పాలెపు ప్రవీణ్ శర్మ తదితర యాజ్ఞికులు, పురోహితుల ఆధ్వర్యంలో వేదికలపై రుక్మిణీ కృష్ణ మూర్తుల నిజ కళ్యాణాన్ని జరిపించారు. అంతకు ముందు పురాణ ప్రవచకులైన విశ్వనాథ శర్మను పట్టణంలో ఊరేగించి, పురాణ శ్రవణం చేసిన భక్తులు ఘనంగా సత్కరించగా, భక్తుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

### పౌరాణికునికి మంత్రి ఈశ్వర్ సన్మానం:

దేవస్థానం పక్షాన బ్రహ్మ శ్రీ కొరిడె విశ్వనాథ శర్మ దంపతులకు శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య లతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు గందె పద్మ , అక్కనపల్లి సురేందర్, ఇనగంటి రమా వెంకటేశ్వరరావు, గునిశెట్టి రవీందర్ , వేముల నరేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి సంగి సత్తెమ్మ , మార్కెట్ కమిటి చైర్మన్ అయ్యోరి రాజేష్ , దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ సీనియర్, అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేదపండితులు బొజ్జ సంతోష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, అర్చకులు, సిబ్బంది. బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రామయ్య, గిరిధర్, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు మధ్వాచారి విజయలక్ష్మి, రాజేశ్వరి, రమాదేవి, శోభ, పద్మ తదితర నిర్వాహకులు వేరువేరుగా, ఉచిత రీతిన సత్కరించారు. భక్తులు దక్షిణ తాంబూలాలు, వస్త్రాలు పౌరాణికులకు సమర్పించుకుని సన్మానించి ఆశీస్సులు పొందారు.

prajamantalu daily pages (30-09)F_times of varha main (13-2).qxd 9/30/2023 12:23 AM Page 7



# అగ్రవర్ణాల కుట్రలో భాగం కాకండి

## పొన్నాలను విమర్శించే నైతిక హక్కు మీకు లేదు

### కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింతకింది మల్లేష్

### ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్



**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** అగ్రవర్ణాల కుట్రలో భాగం కావద్దని, పొన్నాలను విమర్శించే నైతిక హక్కు మీకు లేదని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింతకింది మల్లేష్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అగ్రవర్ణ నాయకుల తొత్తులుగా ఉండి పొన్నాల కు తప్ప బీసీ ల్లో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన సమంజసమేనని కొమ్మూరి వర్గీయులు మాట్లాడటం బీసీల మధ్య కుమ్ములాటలకె తప్ప ఒరిగేదేమీ లేదని, 40 సంవత్సరాల నుండి ఒకే పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తి పొన్నాల అని,పొన్నాలను విమర్శించే నైతిక హక్కు ఎవరికి లేదని,ఇంకోసారి పొన్నాలను విమర్శిస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు.ఆకాశం మీద ఉమ్మితే వారి మీదనే పడుతుందని,ఆకాశం లాంటి వాడు పొన్నాల అని,జనగామ గడ్డ పొన్నాల అడ్డ అని,అందరం కలిసి బీసీ నేత గెలిపించుకుందామని అన్నారు.పొన్నాలకు టికెట్ వద్దని మాట్లాడిన వ్యక్తులు పార్టీ కోసం ఎం చేశారో చెప్పాలని,పార్టీలు మారిన వ్యక్తికి వత్తాసు పలుకుతూ, టికెట్ రాదు అనే భయంతో కొమ్మూరి ఇలాంటి ప్రెస్ మీట్ లు పెట్టియ్యడం హాస్యాస్పదంగా ఉందని,బీసీ లపై ఉన్న అక్కసును,బీసీ లను అణగదొక్కే ప్రయత్నం కొమ్మూరి వర్గీయుల ప్రెస్ మీట్ తో తేటతెల్లం అయ్యిందని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యే నుండి ఏఐసీసీ స్థాయికి చేరిన వ్యక్తి పొన్నాల అని,కొందరు చెంచాలతో పొన్నాల ని విమర్శిస్తే ఊరుకునేది లేదని,టికెట్ తప్పకుండా బీసీ నేత పొన్నాల కె వస్తుందని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికె కృష్ణ స్వామి, జాఫర్ షరీఫ్ మండల ఉపాధ్యక్షులు ఎండీ సర్వర్ ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస్, వట్నాల రామకృష్ణ, జనగామ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాల్నే నరేష్ గౌడ్, నాగరాజు, పెంబర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు ఎండీ ఫయాజ్ యాసరపు పరుశరాములు పాల్గొన్నారు.

## బీజేపీ, ఆర్ఎస్ఎస్ ను గద్దెదించుదాం

### మహిళలను, దేశాన్ని రక్షించుకుందాం



**చిల్పూర్ సెప్టెంబరు 29 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఏఐడిలడబల్యూఏ) జనగాం జిల్లా కమీటి ఆధ్వర్యంలో జీబు జాత నిర్వహించి పలికారు. అనంతరం మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు ఇర్రి హల్య, యండి షబానాలు మాట్లాడుతూ.. మహిళల పట్ల బిజెపి ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మహిళ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని. బిజెపి పాలిత రాష్టాలలో మహిళకు రక్షణ లేకుండా పోతుంది అనేడానికి ఈ మధ్యకాలంలో మణిపూర్ మరణాకండాన్ని మరిపించేందుకు మహిళ ఓటర్ లకు గాలం వేసేందుకు మహిళ బిల్లును ఇచ్చినట్లే ఇచ్చి అందని ద్రాక్ష లాగా తక్షణమే అమలు చేయకుండా మహిళలను మోసాగించడమే పార్లమెంటు లో మెజార్టీ సభ్యులు ఉన్నారని ఏ నిబంధనలు లేకుండా పాస్ చేసుకున్న బిజెపి మహిళా బిల్లుకు వచ్చేసరికి జాప్యం చేయడం. బీజేపీ 2014 లో అధికారంలోకి వచ్చిన తరువాత మహిళ స్వేచ్ఛ స్వాతంత్ర్యల పైన బతుకుదెరువు పై మునుపెన్నాడు లేని విధంగా దాడులు జరుతున్నాయి. మహిళలు ఏమీ మాట్లాడాలి. ఏ ఆహారం తినాలి, ఏ బట్టలు కట్టుకోవాలన్న, మహిళలపై బీజేపీ భయంకర మైన దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. మరో పక్క నిత్యావసర ధరలు గ్యాస్, పెట్రోల్, డిజల్ ధరలు పెంచి ప్రజలను ముంచుతున్నారు, కావున ప్రజలు అందరు జిల్లాలో బీజేపీ నీ తరిమీకొట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ మండల కమీటి సభ్యులు సాదం శ్రీనివాస్, పోలు సంపత్, నాయకులు ముడిక బీమయ్య, నారబోయిన బిక్షపతి, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత, మోకు బావని, పందిల్ల కళ్యాణి, బూడిద అంజమ్మ, శ్రీలత, రాములమ్మ మరియు చిల్పూర్ మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఋణమాఫీ ఋజువేది

### బీజేపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



**చిల్పూర్ సెప్టెంబరు 29 (ప్రజామంటలు):** మండలంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు లక్ష రూపాయలు ఋణమాఫీ చేస్తానని గొప్పలు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి ఋణమాఫీ చేసినట్టుగా ఋజువు ఉందా అని బీజేపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రశ్నించినారు. నియోజకవర్గం లో గొప్పలు చెప్పుకుంటున్నా నాయకులు ముందుగా రైతుల గోస చూసి వారికీ ఋణమాఫీ అయ్యే విధంగా చూడాలని పెరుమాండ్ల డిమాండ్ చేసినారు. ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసింది కానీ నెరవేర్చలేదు, కనీసం ఈ మధ్యలో ఋణమాఫీ చేస్తానని చేసినా వాగ్దానం ఏమైంది రైతులకు ఋణం మాఫీ అయినట్లుగా మళ్ళీ లోన్ డబ్బులు అక్కోంట్లల్లో పడినట్లుగా మెస్సేజ్లు వచ్చినాయి, తీరా బ్యాంక్ కు వెళ్లి అడిగితె డబ్బులు ప్రభుత్వం ఇవ్వలేదు అని చెప్పడంతో రైతులు దిగులు చెంది నిరాశతో వెనుదిరిగి వస్తున్నా రైతులకు వెంటనే ఋణమాఫీ చేసి తిరిగి లోన్ ఇవ్వాలని బీజేపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని మరియు నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులను చూటిగా అడిగినారు. జనగాం జిల్లాలో సన్నకారు రైతులు 35,569 మంది, చిన్నకారు రైతులు 58,292 మంది అనివార్య కారణాలవల్ల పెండింగ్లో ఉన్న రైతులు 237మంది కాబట్టి జనగాం జిల్లాలో లబ్ది పొందాల్సిన మొత్తం రైతులు 94,098 మంది కానీ ఈ ఋణమాఫీ కూడా కేవలం తేదీ 11-12-2018 వరకు లోన్లు తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుంది కాబట్టి 2018 నుండి 2022 వరకు లోన్లు తీసుకున్న రైతులందరికి వర్తించే విధంగా ప్రభుత్వం చెర్యలు చెపట్టాలని బీజేపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మధు, మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బాణాల కందుకూరు రజనీకాంత్, శ్రీనివాస్, భూత్ అధ్యక్షుడు దూరం శ్రీనివాస్ సాదం భీమన్న, రామరాజు కార్యకర్తల పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి. గా పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామకు చేసింది ఏమిటి?




**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటి అని ఎస్ ఎఫ్ ఐ, జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రశ్నించారు. జనగామ మండల కమిటీ సమావేశానికి జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... 2015, 2021 మూడు జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొంది అటు పట్ట భద్రులను ఇటు నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. వారి ఓట్లతో గెలిచి సమస్యలు పరిష్కారం చూప కుండా ప్రగతి భవనంలో పరిమితం అయ్యారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని కనీసం అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావన కూడా తీసుకురాకుండా ఉన్నారన్నారు. 2021 ఎన్నికలో ఎమ్మెల్సీ గా గెలిచి జనగామ నియోజక వర్గంలో ఉన్న ఓబుల్ కేశవపూర్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయం కొరకు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మించి నారన్నారు. కేవలం ఒకే గ్రామానికి 5 లక్షలు అభివృద్ధి చేయడం సిగ్గు చేటని అన్నారు. ఎమ్మెల్సీ గా జనగామ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ఆత్మ విమర్శ చేసుకొని జనగామ నియోజకవర్గంలో ఓటు అడగాలని అన్నారు. అభివృద్ధి చేయకుండా నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చూపకుండా ఓట్లు అడిగే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు. నిరుద్యోగులు పేపర్ లీకేజీలతో ఆందోళన చెంది కోచింగ్ సెంటర్ లలో లక్షల ఫీజులు చెల్లించి ఎమ్మెల్సీగా ఉన్న పల్ల రాజశేఖర్రెడ్డి కనీస స్పందన లేదని మండి పడ్డారు. ముఖ్యంగా నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం చూపకుండా అభివృద్ధి చూపకుండా కేవలం రాజకీయం చేస్తే ప్రజలు తగినగుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, మండల నాయకులు సల్మాన్, నరేష్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

## పెంబర్తి హస్త కళాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్



**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** ఉత్తమ పర్యాటక గ్రామంగా జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో పెంబర్తి హస్తకళల ఖ్యాతితో ఈ అవార్డు వచ్చినందున పెంబర్తి హస్త కళాకారులను జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శుక్రవారం సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం నుండి అవార్డు స్వీకరించిన గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు తోపాటు విశ్వకర్మ బ్రాస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు సీనియర్ కళాకారుడు కూరోజు బుచ్చయ్య చారి, హస్తకళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర అవార్డు గ్రహీత అయిలా సోమ నర్సింహాచారి ని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పూర్వకాలం నుండి పెంబర్తి గ్రామం హస్తకళా క్షేత్రంగా ప్రపంచ ప్రఖ్యాతి పొందుతూ ఎందరో కళాకారులు జాతీయ రాష్ట్రస్థాయి అవార్డులు పొందుతూ హస్తకళా నైపుణ్యాన్ని ఇనుమడింప చేస్తూ నేడు జాతీయ ఉత్తమ పర్యాటక గ్రామంగా అవార్డు పొందడం జనగామ జిల్లాకు గర్వకారణమని కితాబునిచ్చారు. మున్ముందు హస్తకళలను మరింత నైపుణ్యంతో వైవిద్య భరితమైన ఆవిష్కరణలు చేయగలరని ఆకాంక్షించారు. వివిధ ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలలో పెంబర్తి హస్తకళల విక్రయ కేంద్రాలు నెలకొల్పే విధంగా ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి పెంబర్తి కళాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కూరోజు వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి నాగభూషణం, రుద్రోజు శ్రీనివాస చారి, రంగు లక్ష్మణ చారి, బుడిగె శ్రీనివాస్, మల్యాల జనార్ధనా చారి, సయ్యద్ ఖాలిక్, శ్రీపాద ఆంజనేయులు, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత,

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ సుహాసిని




**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ మొదటి అంతస్తులోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని క్యాంపస్ అంబాసిడర్స్ (ఓటు హక్కు నమోదు) లతో ఓటు ప్రాముఖ్యత గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్చాలని కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిధిలోని ఇంటర్మీడియట్ డిగ్రీ ఇంజనీరింగ్ బి ఫార్మసీ తదితర కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులను టీం లీడర్స్ గా ఎంపిక చేసి వారి కాలేజీలో అర్హత కలిగిన వారందరినీ ఓటరుగా నమోదు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న టీం లీడర్స్ ఓటర్ నమోదు వినియోగం అవగాహనపై మాట్లాడారు. ఈ సమావేశంలో స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఈవో కే.రాము, ఇంటర్మీడియట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు కేటాయించిన పనులు సమీక్షించుకోవాలి



**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, జనగామ రిటర్నింగ్ అధికారులు అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని లతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల నేపథ్యంలో నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన పనులు సమీక్షించుకోవాలని తెలిపారు. మ్యాన్ పవర్ కమిటీ, ట్రైనింగ్ కమిటీ, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్ పోర్ట్, సైబర్ సెక్యూరిటీ కమిటీ, స్వీఫ్ కమిటీ, లా అండ్ ఆర్డర్ సెక్యూరిటీ కమిటీ, ఈవిఎం మేనేజ్మెంట్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల కమిటీ, బ్యాలెట్ పేపర్ కమిటీ, ఎంసి ఎంసి కమిటీ, కమ్యూనికేషన్ ప్లాన్, తదితర జిల్లా స్థాయి కమిటీలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, ఈఆర్వోలు మురళీకృష్ణ రామ్మూర్తి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జిల్లా స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, సంబంధిత నోడల్ ఆఫీసర్స్ కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఎన్నికల పర్యవేక్షకులు ఎతేశాం అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో డెంగ్యూ వైరల్ ఫీవర్స్, ప్రత్యేక సానిటేషన్ నిర్వహించాలి



### కుళ్ళిపోయిన మాంసం అమ్మడం వల్ల అనారోగ్యం

### కౌన్సిల్ లో సభ్యుల డిమాండ్

**జనగామ సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ సువాసిని పాల్గొన్నారు. సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ.... జనగామ పట్టణంలో ప్రజలు డెంగ్యూ వైరల్ ఫీవర్ తో చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ప్రత్యేక సానిటేషన్ ద్వారా బ్లీచింగ్ , స్ప్రే ఫాగింగ్ పట్టణ మొత్తం చేయించాలని, అలాగే ప్రత్యేక డ్రైవ్ ద్వారా శానిటేషన్ చేయించి మురికి కాలువలు తీయించాలని అన్నారు. అదేవిధంగా గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతు చేయాలని, వాటితో వృద్ధులు పిల్లలు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ బంద పద్మ మాట్లాడుతూ.... వార్డుల్లో ఉదయం పూట పొల్యూషన్ సౌండ్ తో ఇబ్బంది పెడుతున్నారని అలా కాకుండా చూడాలని, మరి అదే విధంగా బస్టాండ్ ఏరియాలో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ గుర్రం భారతి మాట్లాడుతూ.... నా ఏరియాలోని దోబిఘాట్ ఎత్తివేసి వేరే చోట మార్చాలని కోరారు. కౌన్సిలర్ వంగాల కళ్యాణి మాట్లాడుతూ.... అధికారులు ఫోన్ చేసినప్పుడు సరైన స్పందించటం లేదని, కనీస గౌరవం ఇవ్వడం లేదని, వార్డు సమస్యలు చెప్పుకుందామంటే అందుబాటులో ఉండడం లేదని అన్నారు.కౌన్సిలర్ పాండు, సమద్ మాట్లాడుతూ వార్డులో టెండర్ వేసిన కాంట్రాక్టర్ పనిచేయడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని, అధికార పార్టీ కౌన్సిలర్లకు మాకే ఇబ్బంది అయితే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పొడియం దగ్గరికి వెళ్లారు. కౌన్సిలర్ రామ్ చందర్ మాట్లాడుతూ.... చికెన్, మటన్ డాక్టర్ సర్టిఫికెట్ లేకుంటేనే స్టాంపు ముద్రించకుండానే అమ్ముతున్నారని, కుళ్ళిపోయిన మాంసాన్ని అమ్మడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని, వాటిపై వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఫండ్ నుండి మున్సిపాలిటీకి నిధులు కేటాయించి వార్డుల అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు.కౌన్సిలర్ సుధా మాట్లాడుతూ.... మా వార్డులో అక్రమ కట్టడాలు కడుతున్నారని, ఒక ట్రాక్టర్ మొరం కూడా పోయడం లేదని అన్నారు. కౌన్సిలర్ మంత్రి సుమలత, ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ.... కుక్కల బాధ కోతల బాధ విషయం ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి విషయంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నపం చేసిన కౌన్సిల్ గ్రూపులో పెట్టిన కూడా స్పందించడం లేదని వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. 11 ఎజెండా అంశాలలో 4 ఏజెండాలు తిరస్కరించి మిగతావి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీమతి సువాసిని మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వాటి సమస్యలు దృష్టికి తెచ్చినప్పుడు ప్రతి సమస్యను పరిష్కరించి వారి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతి విషయాన్ని నేను ఫాలోఫ్ లో ఉంటానని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మేము జారీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రజిత, వైస్ చైర్మన్ రాంప్రసాద్, మేనేజర్ రాములు, డిఇ చంద్రమౌళి, టిపిఓ సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com